


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 04-03-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 37 సంచిక : 170 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కమ్యూనిస్టుల కంచుకోటపై

## కాషాయం జెండా

- త్రిపురలో వికసించిన కమలం
- అభివృద్ధి, సానుకూలతకే ప్రజలు పట్టం కట్టారు
- మూడు రాష్ట్రాల ఓటర్లకు కృతజ్ఞతలు
- ప్రధాని నరేంద్ర మోదీ



షిల్లాంగ్/ కోహిమా/ అగర్తలా: కమ్యూనిస్టుల కంచుకోటపై కాషాయ జెండా రెపరెపలాడనుంది. పాతికేళ్లుగా పాతుకుపోయిన త్రిపురలో వామపక్ష ప్రభుత్వాన్ని గద్దె దింపి భాజపా అధికార పీఠాన్ని దక్కించుకుంటోంది. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా విజయం దిశగా దూసుకెళ్తోంది. ఇప్పటికే మ్యాజిక్ ఫిగర్‌కు దగ్గరగా దూసుకొచ్చిన భాజపా.. స్పష్టమైన ఆధిక్యం దిశగా వెళ్తోంది. మరో ఈశాన్య రాష్ట్రం నాగాలాండ్‌లో భాజపాకు గట్టి పోటీ ఎదురవుతోంది. ఇక మేఘాలయలో మాత్రం కాంగ్రెస్ ముందంజలో ఉన్నప్పటికీ, ఇక్కడ ఫలితాలు హంగ్ దిశగా సాగుతున్నాయి.

**కంచుకోటను బద్దలుకొట్టి..**

వామపక్షాల కంచుకోట అయిన త్రిపురలో వరుసగా ఐదు సార్లు లెఫ్ట్‌ఫ్రంట్ అధికారంలో ఉంది. అయితే ఈ ఎన్నికల్లో మాత్రం ఆ కూటమికి ఎదురుదెబ్బ తగులుతోంది. తొలి గంటల్లో వామపక్షాలు ఆధిక్యంలో కన్పించినప్పటికీ.. ఆ తర్వాత ఫలితాలు పూర్తిగా తారుమారయ్యాయి. అనూహ్యంగా భాజపా ముందంజలోకి రావడమే కాకుండా.. గెలుపు దిశగా దూసుకెళ్తోంది. ఇప్పటికే 22 స్థానాల్లో గెలుపొందిన భాజపా మరో 19 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇక అధికార సీపీఎం కూటమి 8 స్థానాల్లో విజయం సాధించింది.

**నాగాలాండ్‌లోనూ భాజపా హవా..**

మరో రాష్ట్రమైన నాగాలాండ్‌లో భాజపాకు గట్టి పోటీ ఎదురవుతోంది. అధికార ఎన్‌పీఎఫ్, భాజపా కూటమి, ఎన్డీపీపీ మధ్య హోరాహోరీగా పోరు సాగుతోంది. తరువాయి 2లో





## చేపలుప్పాడలో దళిత తేజం



- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- బీసీ బాలుర వసతి గృహం తనిఖీ
- ఎగువపేటలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం
- మంత్రి గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నంః స్థానిక భీమిలిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ముందుగా చెపలుప్పాడలో దళిత తేజం కార్యక్రమంలో పాల్గొని అక్కడ తరువాయి 2లో

## గందరగోళం సృష్టిస్తున్నారు



హైదరాబాద్: రాష్ట్ర విభజన చట్టం అమలు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేస్తున్న ప్రకటనలు విరుద్ధంగా ఉన్నాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్‌లోని జనసేన కార్యాలయంలో జేఎఫ్‌సీ తుది నివేదిక వివరాలను వెల్లడించేందుకు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రంలోని ప్రభుత్వ పెద్దలు విరుద్ధమైన ప్రకటనలు చేస్తూ ప్రజలు కూడా గందరగోళానికి గురయ్యేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. దీనిపై స్పష్టమైన అవగాహన కోసం ప్రజల్లో ఉన్న అయోమయాన్ని తొలగించేందుకు అనుభవజ్ఞులైన వారితో జేఎఫ్‌సీ ఏర్పాటు చేశామన్నారు.

జనసేన ఆవిర్భావానికి కారణం రాష్ట్ర విభజన. అందుకే పార్టీని పెట్టాం. విభజనలో ప్రజల పాత్ర లేదు. రాజకీయ నాయకుల పాత్రే ఉంది. ఇబ్బంది పడింది, బాధపడుతున్నది మాత్రం ప్రజలే. ప్రజలకు సంబంధించిన మాటల్ని ఎవరూ మాట్లాడటం లేదు. రాజకీయాలకు సంబంధించిన మాటలు మాత్రమే మాట్లాడుతున్నారు. ఆ ప్రక్రియతో చాలా మంది బాధపడ్డాం. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య సామరస్యపూరిత వాతావరణం ఉంది. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా సామరస్యపూరిత తరువాయి 2లో

## అవినీతి తిమింగలాలు

- ఏకకాలంలో 26 చోట్ల దాడులు
- 70 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు గుర్తింపు
- వీఆర్వో, చైన్‌మెన్‌ల అక్రమలీలలు



విశాఖ క్రైంః విశాఖలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులపై శనివారం ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని అభియోగంతో ఎసిబి అధికారులు దాడులు చేపట్టగా కళ్లు బైర్లు కమ్మే ఆస్తులు చూసి నివ్వెరపోయారు. వీరిలో ఇద్దరు విలేజ్ రెవెన్యూ తరువాయి 2లో



సంజీవ్‌కుమార్



నాగేశ్వరరావు

### పార్లమెంట్‌ను స్తంభింపజేస్తాం



రాజమహేంద్రవరం: అమరావతిలోని తరువాయి 2లో




## మరుగుదొడ్ల నిర్మాణాలపై తీవ్ర అసంతృప్తి

**సకాలంలో లక్ష్యాలను సాధించలేకపోయారని ఆగ్రహం .. వారం రోజుల్లో నిర్మాణాలన్నీ పూర్తి చేయాలని ఆదేశం**

**విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**



విశాఖపట్నంః నిర్ణీత గడువులో మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా విశాఖను తీర్చి దిద్దలేకపోయారని మండలాల ప్రత్యేక అదికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల స్థాయి అధికారులపై జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రానున్న వారం రోజుల్లో 10వ తేదీకల్లా మరుగుదొడ్ల నిర్మాణాలను అన్నింటినీ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ రోజూ టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ మరుగుదొడ్ల నిర్మాణాల ప్రగతిని సమీక్షిస్తానని, వీటి నిర్మాణాల్లో ఏమాత్రం అలక్ష్యం వహించినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. శనివారం మండలాల ప్రత్యేక అధికారులు, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. శనివారం మండలాల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణం, జియోట్యాగింగ్ పనుల ప్రగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15కల్లా మరుగుదొడ్ల నిర్మాణాలన పూర్తి చేయాలని గడువు విధించినప్పటికీ నేటి వరకూ పూర్తి చేయకపోవడానికి కారణాలేంటని అధికారులను ఆయన నిలదీశారు. నిర్మాణాలు పూర్తి చేయాల్సిన లక్షా 29 వేల 303 మరుగుదొడ్లలో 20,300 మరుగుదొడ్ల నిర్మాణాల పనులను ఇప్పటి వరకూ ప్రారంభించకపోవడానికి గల కారణాలను ఆయా మండలాలకు చెందిన అధికారులను ప్రశ్నించారు. బుచ్చియ్యపేట, పద్మనాభం, దేవరాపల్లి, రావికమతం, చోడవరం తదితర మండలాల్లో నిర్మాణ పనులు పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆయా మండలాల అధికారులు ప్రత్యేక చొరవ చూపుతూ నిర్ణీత గడువులో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా నిర్మాణ సామగ్రిని ముందుగా సమకూర్చుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏమన్నా సమస్యలుంటే తరువాయి 2లో






మొదటి పేజీ తరువాయి

## మరుగుదొడ్ల నిర్మాణాలపై తీవ్ర అసంతృప్తి

వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సకాలంలో పూర్తయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. జడ్పి సిఇఓ జయప్రకాష్ నారాయణ్, డ్వామా పీడీ కల్యాణ చక్రవర్తి, పంచాయితీరాజ్ ఎస్ఇ వేణుగోపాల్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల కంచుకోటపై కాషాయం జెండా

ప్రస్తుతం ఎన్డీపీపీ కూటమి 14 స్థానాల్లో గెలుపొంది.. 14 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. అధికార ఎన్‌పీఎఫ్ 14 స్థానాల్లో గెలుపొంది 15 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. పూర్తి ఫలితాలు వెల్లడయ్యేదాకా ఈ రాష్ట్రంలో ఉత్కంఠ కొనసాగే అవకాశం కనబడుతోంది.

హంగ్ దిశగా మేఘాలయ..

ఇక మేఘాలయలో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగుతోంది. ఇప్పటికే 16 స్థానాల్లో గెలుపొందిన కాంగ్రెస్ మరో 6 స్థానాల్లో ముందంజలో ఉంది. కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం కన్పించడం లేదు. ఇదిలా ఉండగా.. ఎన్‌పీపీ, యూడీపీతో కలిసి ఈ రాష్ట్రంలోనూ తామే విజయం సాధిస్తామని భాజపా చెబుతుండటం గమనార్హం. మరోవైపు మేఘాలయలో ఇతరులు కూడా అధిక స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. దీంతో ఇక్కడ హంగ్ ఏర్పడే అవకాశాలు కనబడుతున్నాయి.

## చేపలుప్పాడలో దళిత తేజం

వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అరిప్పించారు. అనంతరం బి.సి. బాలురు వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేశారు. వెళ్లి అక్కడ విద్యార్థులుతో చర్చించి పరిస్థితులను గూర్చి తెలుసుకొని అసంతృప్తి వ్యక్తం చేశార. వెంటనే వార్డెన్‌ను సస్పెండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిక్కాల విజయబాబు, మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.ఎన్ .రాజు, బీమిలి ఎం.పి.పి. యరబాల క్రిష్ణవేణి, అనిల్ ప్రసాద్ , మార్కెట్ కమీటి చైర్మన్ కోరాడ నాగభూషణరావు, జిల్లా రూరల్ తెలుగు మహిళా అద్యక్షురాలు కురుమిన లీలావతి, జహనారా, మాజీ ఎం.పి.పి.గాడు వెంకటప్పడు, దళిత నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

**భీమిలిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన గంటా**

భీమునిపట్నం స్థానిక ఎగువపేటలో 17 లక్షలతో నిర్మించిన కమ్యూనిటి హాల్‌ను ప్రారంభించారు. అలాగే క్రిష్ణాకోలని లో కోటి ఇరవై ఐదు లక్షలతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. ముందుగా కె.జి.బీ విద్యార్దులు చేసిన సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయములు చదువు చున్న బాలికలకు వచ్చే ఏడాది నుండి ఇంటర్ కూడా పెట్టడానికి పయత్నము చేస్తున్నామని మన సీఎం నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో 15 శాతం ఎడ్యుకేషన్ కోసం కేటాయిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిక్కాల విజయబాబు, ఎం.పి.డి.ఓ .కె.హరిప్రసాద్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు డి.రామకృష్ణ, మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.ఎస్. రాజు, బీమిలి ఎం.పి.పి. యరబాల క్రిష్ణవేణి, అనిల్ ప్రసాద్, మార్కెట్ కమీటి చైర్మన్ కోరాడ నాగభూషణరావు, జిల్లా రూరల్ తెలుగు మహిళా అద్యక్షురాలు కురుమిన లీలావతి, జహనారా, మాజీ ఎం.పి.పి.గాడు వెంకటప్పడు, భీమిలి, తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, కొప్పల రమేష్, తదితరులు పాలుగున్నారు.

**బార్ అసోసియేషన్ సభ్యులు మంత్రి గంటాకు వినతి పత్రం**

భీమిలి గంటా క్యాంపు కార్యాలయంలో భీమిలి బార్ అసోసియేషన్ సభ్యులు మంత్రి గంటా శ్రీనివాసరావుని కలిసి సబ్ కోర్ట్ భీమిలికి కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందించి వెంటనే న్యాయ శాఖ మంత్రికి సిఫార్సు చేసి సబ్ కోర్ట్ ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భీమిలి బార్ అసోసియేషన్ అద్యక్షులు జనార్ధన్, సభ్యులు పార్వతీశం, వెంకటేష్, కె.ఆర్.ఎం. సుధాకర్, మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.ఎన్ రాజు, భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిక్కాల విజయబాబు, బీమిలి ఎం.పి.పి. యరబాల క్రిష్ణవేణి, అనిల్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## గందరగోళం సృష్టిస్తున్నారు

వాతావరణాన్ని సృష్టించుకున్నారే తప్ప ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్రం గానీ తీసుకొన్న ప్రత్యేక చర్యలేమీ లేవు. ప్రజలే ముందుకొచ్చి సామరస్య వాతావరణం కల్పించుకున్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. విభజనతో అనేక సంస్థలు హైదరాబాద్‌లోనే ఉండిపోయాయి. మనుషుల్ని కదిలించగలం గానీ స్థిరాస్థుల్ని కాదు. ఇలాంటి సమస్యల్ని ఎలా పరిష్కరించాలనే అంశంపై చర్చించి విభజన చట్టంలో పేర్కొన్న 11 అంశాలు కమిటీలో ముందుకొచ్చాయి.

అందరూ నన్ను నిలదీస్తున్నారు..

ఆవిర్భావానికి కారణం ప్రజలకు జరిగిన అన్యాయం. భాజపా, తెదేపాల గెలుపునకు నేను కృషిచేశాను. నాపై నైతిక బాధ్యత ఉంది. వాళ్లేం చేసినా బయటకువెళ్లినప్పుడు నన్ను భాజపా, తెదేపా భాగస్వామి అంటారు. అందువల్ల నైతికంగా సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. ఎన్డీయే సమావేశంలో కచ్చితంగా విభజన హామీలను నెరవేరుస్తామని చెప్పారు. ఏపీకి 15 ఏళ్ల హోదా ఇస్తామన్నారు. వాటిని నేనూ నమ్మా. అందుకే మనస్ఫూర్తిగా పనిచేశాను. ఇన్ని విరుద్ధ ప్రకటనలు వస్తున్నప్పుడు మీరేం చేస్తున్నారని చాలా మంది నన్ను నిలదీస్తున్నారు. చాలా మంది మేధావులు, అనుభవజ్ఞులు, పరిపాలనా అనుభవం కల్గిన వ్యక్తులంతా కలిస్తేనే అందరికీ అవగాహన కల్పించొచ్చని ఈ కమిటీని ఏర్పాటు చేశాం.

11 అంశాలు గుర్తించాం..

దీనికి సంబంధించి 11 అంశాలను జేఎఫ్‌సీ గుర్తించింది. రాష్ట్ర విభజన చట్టంలో చాలా అంశాలు ఉన్నాయి. కానీ ఏవైతే ప్రజలకు వెంటనే ఉపయోగపడతాయో వాటిని గుర్తించి ముందుకు తీశాం. వాటిలో మొదటిది ప్రత్యేక హోదా. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ పథకాలకు 90 శాతం కేంద్రం నిధులు వస్తాయి. ఆ వివరాలన్నీ నిపుణులతో సేకరించాం. మొదటి 100 రోజులు ఎవరినీ ఇబ్బంది పెట్టలేదు. వూరుకున్నాం. హోదా ఇస్తారని అందరిలాగే నేనూ నమ్మాను. ఇంకా చేయకపోయే సరికి ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. తిరుపతిలో మాట్లాడినప్పుడు అసలు ఇస్తారా? లేదా? ఆ ఉద్దేశం ఉందా? అని అడిగాను. వెంటనే మాట్లాడారు. కొద్దిరోజులయ్యాక కాకినాడలో సభ పెట్టినప్పుడు హడావుడిగా అర్ధరాత్రి 12 గంటలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించారు. కొండంత ఆశ చూపించి.. పాచిపోయిన లడ్డూలు ఇచ్చారు. పాచిపోయిన లడ్డూలు ఇచ్చారని నేను విమర్శిస్తే.. మా కవి ఇష్టమని తెదేపా నేతలు అన్నారు. ఈ రోజున అవే పాచిపోయిన లడ్డూలు కూడా సరిగా రాలేదు. అవి కూడా ఈ రోజుకీ ఇవ్వలేదు. రాష్ట్రం విభజించేటప్పుడు తేనె రాసి వదిలేశారు. నాలాంటివాళ్లతో సహా ఐదేళ్లు పదేహేనేళ్లు అని చెప్పి ఎంపీలయ్యారు.. ఎమ్మెల్యేలు అయ్యారు.. ప్రభుత్వాలు ఏర్పాటు చేశారు. ప్రజలకు విపరీతంగా నష్టం జరుగుతోంది. దీంతో ఉడుముకు ముఖం దగ్గర రాసిన తేనెలా అయిపోయింది హోదా పరిస్థితి.

**విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారు..**

సీఎం ఒకసారి ప్రత్యేక హోదా కావాలన్నారు. ఇంకోసారి ప్రత్యేక ప్యాకేజీ చాలన్నారు. పాచిపోయిన లడ్డూలైనా ఫర్వాలేదన్నారు. ఇప్పుడు హోదా ఇవ్వాలని అడుగుతున్నారు. ఇంత విరుద్ధ ప్రకటనలెందుకు? ప్రజలకు మీరేం చేయాలో అది చేయరు. ఇలా ప్రజల్లో గందరగోళం సృష్టించి పదవులు పొందుతున్నారు. నష్టం ప్రజలకు జరుగుతోంది. ఇదెక్కడికి దారితీస్తుందనే భయం నాలో ఉంది. ఇచ్చిన హామీలను పరిష్కరించనప్పుడు ప్రజల్లో ఎలాంటి అశాంతికి దారితీస్తుందో ప్రధాని అభ్యర్థిగా మోదీ ఉన్నప్పుడు గాంధీనగర్‌కు వెళ్లి చెప్పాను. గుర్తించాలని కోరాను. అర్థం చేసుకున్నారు. ఆయన ప్రధాని అయ్యాక వచ్చిన ఇబ్బందులేమిటో నాకు తెలీదు గానీ ఎందుకు ఇలా చేస్తున్నారో నాకు ఏమాత్రం అర్థం కావడం లేదు. నాలుగేళ్లు మీకు ఎందుకు పట్టింది? పరిపాలనా అనుభవం ఉన్న మీరే ఇంత గందరగోళంగా వ్యవహరిస్తే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుంది? దీనిద్వారా ప్రజలకు ఎలాంటి నష్టం జరుగుతుందో ఆలోచించండి. దీన్ని ముందుకు తీసుకెళ్లకపోతే అనిశ్చితికి దారితీస్తుంది. దీనివల్ల రాజకీయ సమీకరణాలు మారిపోయే అవకాశం ఉంది అని పవన్ తన ప్రసంగంలో వివరించారు.

## అవినీతి తిమింగలాలు

అధికారులు కాగా (వీఆర్వోలు) చైన్ మెన్‌గా పనిచేస్తున్నారు. ముగ్గురుకు ముగ్గురు తిమింగలా లేనని అధికారులు అంటున్నారు. వీఆర్వోగా పనిచేస్తున్న కాత్రేవుల సంజీవ్ కుమార్, వెంకటేశ్వరరావు ,జివిఎంసి మూడో జోన్ చైన్ మాన్ నాగేశ్వరరావు చిరు ఉద్యోగులే గాని వీరి ఆ అక్రమ ఆస్తులు చూస్తుంటే ఏసిబి అధికారులే ఆశ్చర్యపోతున్నారు .ఈ ముగ్గురి అవినీతికి సంబంధించి ఏసిబి డిఎస్పీ రామకృష్ణ ప్రసాద్ వెల్లడించిన వివరాలు..

మల్కాపురం సబ్ డివిజన్లోని ములగాడ వీఆర్వో సంజీవ్ కుమార్, అర్బన్ తహసీల్దార్ పేరిట కారును వినియోగిస్తూ పలు మోసాలకు పాల్పడినట్లుగా అధికారులు గుర్తించారు . 46వ వార్డు కుచెమ్మ కాలనీకి చెందిన ప్రభుత్వ భూమి కెఎన్‌ఆర్ రియల్ ఎస్టేటుకు అప్పగించిగా స్థానికుల ఫిర్యాదుతో కలెక్టర్ సస్పెండ్ చేశారు .అలాగే ఊర్వశి థియేటర్ వద్ద ఓ అపార్ట్‌మెంట్ నర్సిపట్నం ఎలమంచిలి ప్రాంతాలలో భారీ ఆస్తులు ,ఆటోనగర్‌లో కొడుకు పేరు మీద ఓ సిమెంట్ కంపెనీ ఆరిలోవలో అరవై సెంట్ల స్థలం కాపులుప్పాడలో ఎకరా భూమి కొత్త వలసలో 200 ఎకరాల స్థలం మాధవదారలో రెండు స్థలాలు, మధురవాడలో రెండు స్థలాలు .ఇంట్లో అరకిలో బంగారం లక్షా ఇరవై అయిదు వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 30 కోట్లకు పైగా ఉండవచ్చని అన్నారు. ఈ విచారణ జరుగుతుండగానే సంజీవ్ కుమార్ సృహతప్పి పడిపోవడంతో ఆస్పత్రికి తరలించారు.

మద్దిలపాలెం వీఆర్వోగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు అక్రమ ఆస్తులు పెద్దగంట్యాడలో రెండు ఇళ్లు కూతురి పేరిట 33 లక్షల విలువ చేసే మరో ఇల్లు, కొడుకును ఉక్రేన్‌లో ఎంబీబీఎస్ చదివిస్తున్నట్లుగా గుర్తించారు. భారీ సంఖ్యలో నగదు, బంగారం, బీమా పాలసీలు గుర్తించారు. ఇతని ఆస్తుల విలువ సుమారు 10 కోట్లుగా గుర్తించారు.

మరో తిమింగలం జోన్ త్రీ చైన్‌మాన్ పని జరగాలంటే చేయి తడపాల్సిందే ఇతని ఆస్తులు మద్దిలపాలెంలో రెండు ఇళ్లలు ఆరిలోవలో రెండుఇళ్లు యాభై లక్షల బ్యాంకు నిల్వలు, అయిదు లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్, రెండు కార్లు, రెండు బైక్‌లు ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువ 10 కోట్లపైనే ఉంటుందని ఏసిబి అధికారులు తెలిపారు. మరింత సోదాల అనంతరం వీరి ఆస్తుల విలువ తెలుపుతామని మీడియాకు ఏసిబి డిఎస్పీ రామకృష్ణ ప్రసాద్ తెలిపారు.

## పార్లమెంట్‌ను స్తంభింపజేస్తాం

ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలు తమ అభిప్రాయాలు వ్యక్తంచేశారని ఎంపీ మురళీమోహన్ అన్నారు. రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చి 5 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ బడ్జెట్ మలివిడత సమావేశాల్లో తాము తీవ్ర నిరసన తెలుపుతామన్నారు. ఈ సమావేశాలు ఏప్రిల్ 10 వరకు జరుగుతాయని, ఈలోగా కేంద్రం స్పష్టమైన నిర్ణయం తీసుకొనేలా నిరసనలతో పార్లమెంటును స్తంభింపజేస్తామని తెలిపారు. లేదంటే ఏప్రిల్ 5న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం మేరకు తాము ముందుకెళ్తామని మురళీమోహన్ స్పష్టంచేశారు. వైకాపా అవిశ్వాస తీర్మానం అనడం వల్ల ఒరిగేదేమీ ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.

# త్వరలో మగవారే కట్నం ఇచ్చి పెళ్లి చేసుకుంటారు

**ఎన్టీఆర్ ట్రస్ట్ 20వ వార్షికోత్సవం**

**ట్రస్ట్ ద్వారా వేలమంది పిల్లలకు చదువు**

**ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి**

**సీఎం చంద్రబాబు నాయుడు**



హైదరాబాద్: మగపిల్లలు కట్నం ఇచ్చి పెళ్లి చేసుకునే రోజులు ఎంతో దూరంలో లేదని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో తొలి మహిళా యూనివర్సిటీ ఎన్టీఆర్ కృషేనని ఆయన చెప్పారు. గండిపేటలోని ఎన్టీఆర్ ట్రస్ట్ 20వ వార్షికోత్సవానికి చంద్రబాబు కుటుంబ సభ్యులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది మన దేశంలోనే అని చెప్పారు. లెక్కల్లో కూడా మనమే మేటి... సున్నాను మనమే కనుగొన్నామన్నారు. ప్రపంచంలో నలుగురు ఐటీ ప్రొఫెసర్లలో ఒకరు ఏపీ వారే ఉన్నారని గుర్తుచేశారు. ట్రస్ట్ ద్వారా వేలమంది పిల్లలకు చదువు చెప్పించడం గర్వాంగా ఉందన్నారు. పిల్లలకు ఇవ్వవలసింది ఆస్తులు కాదు, చదువు సంస్కారమని చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు చేయలేని పనులు ట్రస్ట్ ద్వారా చేస్తామన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ పెట్టి సేవచేయడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. మగవారితో సమానంగా మహిళలను చూడాలనే ఆలోచన ఎన్టీఆర్‌దేనని సీఎం పేర్కొన్నారు.

## ఓటమిపై స్పందించిన సీపీఎం

**మీడియాతో మాట్లాడుతున్న ఏచూరి**



న్యూఢిల్లీ : త్రిపుర ఎన్నికల ఓటమిపై సీపీఎం స్పందించింది. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడారు. బీజేపీ డబ్బు, అధికారాన్ని ఉపయోగించి వామపక్షేతర శక్తులను ఒక తాటిపైకి తీసుకొచ్చిందని.. ఈ క్రమంలోనే అది విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు.

డబ్బును భారీ స్థాయిలో పంచి బీజేపీ అనైతిక రాజకీయాలను ప్రదర్శించింది. సీపీఎం, కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లను తనవైపు తిప్పుకోవటంలో విజయం సాధించింది. అయినప్పటికీ వామపక్ష పార్టీ 45 శాతం ఓటు బ్యాంకును సాధించింది. అందుకు త్రిపుర ప్రజలకు ధన్యవాదాలు అని తెలిపారు. అంతకు ముందు ఆయన ట్విట్టర్‌లో కూడా స్పందించారు. త్రిపుర ఓటర్లు బీజేపీ-ఐపీటీఎఫ్ కూటమికి ప్రజలు పట్టం కట్టారని, 25 ఏళ్లుగా తమకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే బీజేపీ మోసపూరిత రాజకీయాలను ప్రశ్నించటం మాత్రం తాము ఆపబోమని.. దేశవ్యాప్తంగా బీజేపీ-ఆరెస్సెస్ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని ఆయన వెల్లడించారు.

## సాయిగణపతిలో 'డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్' పై సెమినార్



విశాఖపట్నం : ఆనందపురం మండలం, గిడిజాల గ్రామంలోని సాయిగణపతి ఇంజనీరింగ్ కళాశాలలో డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్.. రిలవెన్స్ & ఇష్యూస్‌పై సెమినార్‌ను ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ విభాగం నిర్వహించింది. జెఎన్‌టియు విజయనగరం ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ విఎస్ వకుల ఈ సెమినార్‌ను ఇచ్చారు. ఒక దేశాభివృద్ధికి విద్యుత్ ఉత్పత్తి, వాడకం ఒక ప్రామాణికమని ఆమె అన్నారు. డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ యొక్క ఆవశ్యకతను, దాని ప్రయోజనాలను ఆమె వివరించారు. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను అందుకునేందుకు సౌర, వన, బయోమాస్ వంటి రెన్యూవబుల్ విద్యుత్ ఉత్పత్తి వనరులను వాడుకోవాలని, తద్వారా అంతరాయం లేని నిరంతర విద్యుత్‌ను మనం పొందగలమని ఆమె అన్నారు. హైబ్రిడ్ పవర్ సిస్టం మోడలింగ్‌కు సహకరించే 'హెూమర్' సాఫ్ట్‌వేర్‌ను గూర్చి ఆమె విద్యార్థులకు వివరించారు. ఎకనామికల్ పవర్ జనరేషన్ (తక్కువ ఖర్చుతో విద్యుతుత్పత్తి)కు అనువైన హైబ్రిడ్ మోడల్స్‌ను దీని ద్వారా అంచనా వేయగలమని ఆమె అన్నారు. విద్యార్థులు సౌర, పవన విద్యుత్ ద్వారా విద్యుదీకరణ చేయుటపై దృష్టి ఉంచి కళాశాల ప్రాంగణంలో దానిని అన్వయించేలా కృషి చేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. జోషువా జయ ప్రసాద్ విద్యార్థులు ఇట్టి సెమినార్‌లతో లబ్ధిపొందాలని రెన్యూవల్ ఎనర్జీపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇలాంటి సెమినార్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమని, జ్ఞాన సముపార్జన సాధ్యమని కరస్పాండెంట్ ఎస్. వేణుగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ అధ్యాపకులు పి. జానీఖాన్, గాయత్రి, గణేశ్వరి, సిహెచ్‌ఎన్ రావు, జ్యోతి, కిషోర్, సుశీల సహా ఇఇఇ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజధానికి కేంద్రం సాయం చేయాలి

**లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ**



హైదరాబాద్: రాజధాని నిర్మాణానికి సాయం చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ చెప్పారు. జనసేన కార్యాలయంలో జేఎఫ్‌సీ తుది నివేదిక వెల్లడి సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన రాజధానిలో మౌలిక వసతులకు కేంద్రం నుంచి సాయం అందాలన్నారు. మాట్లాడుతూ 11 రాష్ట్రాల్లో ప్రత్యేక హోదా అమలులో ఉందని ఆయన వెల్లడించారు. వెనకబడిన 7 జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇవ్వాలన్నారు. విశాఖ-చెన్నై కారిడార్‌కు రూ.6వేల కోట్లు రావాలన్నారు.

పోలవరం డబ్బుల ప్రస్తావన మేము తీసుకురాలేదని వెల్లడించారు. పోలవరం నిర్మాణంతో పాటు పునరావాస పనులు కూడా చేపట్టాలన్నారు. దుగరాజపట్నం పోర్టును కేంద్రం పట్టించుకోవట్లేదని.. రాష్ట్రం కూడా ఉదాసీనంగా ఉందన్నారు. ఉన్నదాంట్లో స్పష్టత తీసుకొచ్చేందుకు ప్రయత్నించామన్నారు.

## నవశకానికి నాంది

## భాజపాకు స్వర్ణయుగం: అమిత్‌షా

దిల్లీ: ఈశాన్య రాష్ట్రాల్లో భాజపా సాధించిన విజయం నవశకానికి నాంది అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా అన్నారు. ఇది ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విధానాలకు లభించిన విజయమన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ .. ఒడిశా, పశ్చిమ్‌బంగా, కేరళలో అధికారం కైవసం చేసుకున్న తర్వాతే భాజపాకు స్వర్ణయుగం అవుతుందన్నారు. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల్లోని భాజపా కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. త్రిపుర ప్రజలు వామపక్షాల నుంచి విముక్తి కావాలని భావించారని వ్యాఖ్యానించారు. త్రిపురలో పలువురు కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారని.. ఈ విజయం కార్యకర్తలదిగా అభివర్ణించారు. కర్ణాటకలోనూ భారీ విజయం సాధించేందుకు ముందుకెళ్తున్నామన్నారు. త్రిపురలో 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 1.3శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని.. నేడు 43 స్థానాల్లో గెలుస్తున్నామని అన్నారు. త్రిపుర, నాగాలాండ్‌లో కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయిందన్నారు. త్రిపురలో 20 గిరిజన నియోజకవర్గాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులే గెలిచారని వెల్లడించారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు శాంతి, అభివృద్ధిని కోరుకుంటున్నారని అమిత్‌షా తెలిపారు.

త్రిపురలో పాతికేళ్ల వామపక్ష ప్రభుత్వ పాలనకు భాజపా చెక్ పెట్టింది. గతంలో ఒక్క స్థానం కూడా లేని భాజపా ఈ ఎన్నికల్లో 60 స్థానాలున్న త్రిపుర అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన మెజార్టీని ఇప్పటికే సాధించింది.

## ఏపీలో తొలిసారి సెట్ టాప్ బాక్స్‌ల తయారీ పరిశ్రమ

తిరుపతి: ఆధునాతన సాంకేతికతను రాష్ట్ర ప్రజలకు చేరువచేస్తూ నవ్యాంధ్రను అభివృద్ధిపథంలో అగ్రగామిగా ఉంచాలన్న లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. దేశంలో తొలిసారి ఫైబర్‌గ్రిడ్ విధానాన్ని అతి తక్కువ ధరకు అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రభుత్వం.. అందుకు అవసరమయ్యే సకల సదుపాయాల కల్పనకు స్థానిక పరిశ్రమలకు అవకాశం కల్పిస్తోంది. దేశంలో మొదటిసారిగా సెట్ టాప్ బాక్స్‌ల తయారీ తిరుపతిలో జరగబోతోంది.

ఫైబర్‌గ్రిడ్ విధానం ద్వారా అతితక్కువ ధరకు ఇంటర్నెట్, టీవీ, టెలీఫోన్ సేవలను అందించేందుకు వినియోగించే అధునాతన సెట్ టాప్ బాక్స్ పరిశ్రమ తిరుపతిలో ఏర్పాటవుతోంది.

దేశంలోనే తొలిసారిగా ఫైబర్ గ్రిడ్ విధానాన్ని అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. రూ.149లకే మూడు రకాల సేవలు అందించి ప్రత్యేకతను చాటుకుంది. అత్యంత ఆధునిక విధానంలో సేవలు అందించడాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం వాటికి అవసరమైన సెట్ టాప్ బాక్స్‌లను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది.

# సినిమా హాల్స్ బంద్ సక్సెస్



గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలోని పలు సినిమా హాల్స్ బంద్‌ను పాటించాయి. థియోటర్ల యాజమానులు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు ఇచ్చిన పిలుపు మేరకు గాజువాక, శ్రీహరిపురం, కూర్మన్నపాలెంలోని సినిమా థియోటర్లు సినిమాల ప్రదర్శనలను నిలిపివేసారు. డిజిటల్ ప్రొవైడర్స్ అద్దెను క్రమంగా పెంచుకుంటూ పోవడం వలన అద్దెబారం ఎక్కువకావడంతో థియోటర్లల్లో సినిమాలను నిలిపివేస్తున్నట్లు సినిమాహాల్స్ యాజమాన్యం తెలిపింది. అంతేకాకుండా సినిమా నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ నుంచి వర్చువల్ ప్రింటింగ్ ఫీజు వసూలు చేస్తున్నారని, వారానికి మొదట్లో ఆరువేలు రూపాయలు ఉండేదని, ఈ ఫీజును రూ. 25వేలకు పెంచేసారన్నారు. దీంతో రెండు రాష్ట్రాల్లో గల థియోటర్లు యాజమానులు డిస్ట్రిబ్యూటర్లు ఇచ్చిన పిలుపు మేరకు బంద్‌ను పాటిస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లీస్ సినిమాలకు వర్చువల్ ఫీజలు వసూలు చేయడంలేదని, ప్రాంతీయ చిత్రాలకు మాత్రం ఫీజు వసూలు చేస్తున్నారని అందువలన స్వచ్ఛందంగా బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణాది సినిమాలను చిన్నచూపు చూస్తున్నారని, ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని ఇది అత్యంత దారుణమని, దీంతో నష్టాలు బారిన పడుతున్నామని, గత్యంతరం లేక బంద్‌ను పాటిస్తున్నట్లు థియోటర్ల యాజమాన్యాలు తెలిపాయి.

# రవాణారంగ కార్మికుల సమ్మెలో పాల్గొనండి

## దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం: మార్చి 5 నుండి జరగబోయే పార్లమెంటు సెషన్స్‌లో ప్రవేశపెట్టనున్న టూవీలర్ నుండి హెవీవెహికల్ నూతన చట్టాన్ని వ్యతిరేకిస్తూ తలపెట్టనున్న సమ్మెలో రవాణా రంగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి డి.అప్పలరాజు కోరారు. ఈ సందర్భంగా శనివారం సిఐటియు ఆఫీస్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. రోడ్డు రవాణా రంగంలో టూవీలర్ నుండి హెవీవెహికల్ వరకు అన్ని రకాల వాహనాల యజమానులను, డ్రైవర్లను జైలుపాలు, భారీఫైన్లతో మన కష్టార్జితాన్ని లూటీ చేసే విధంగా కేంద్రంలోని బిజెపి, టిడిపి ప్రభుత్వం నూతనరోడ్డు రవాణా సవరణ బిల్లును సిద్ధం చేసిందని దీనిని రవాణా రంగ కార్మికులందరూ వ్యతిరేకస్తూ దేశవ్యాప్తంగా తలపెట్టనున్న సమ్మెలో పాల్గొనాలన్నారు.

పెట్రోల్, డీజిల్‌ను జిఎస్‌టి పరిధిలోకి తేవాలని, ట్రాన్స్‌పోర్టు కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్, పెన్షన్‌తో కూడిన సమగ్రచట్టం చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 6న దేశవ్యాప్తంగా నిరసనలు పెద్ద ఎత్తున చేపట్టాలని, మోడీ ప్రభుత్వం బిల్లును రద్దుచేయకపోతే దేశవ్యాప్తంగా ట్రాన్స్‌పోర్టు బంద్ చేయాలని ఫిబ్రవరి 15న ఢిల్లీలో అఖిల భారత రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ల కన్వెన్షన్ నిర్ణయం మేరకు



విశాఖలో మార్చి 6న ఉదయం 10గం॥లకు సరస్వతి పార్కు నుండి మహాప్రదర్శన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సభ జరపాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికైనా ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు ఉండేవిధంగా సమగ్ర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దిమ్మతిరిగే విధంగా మోటార్ కార్మికులు ఈ మహాప్రదర్శనలో పాల్గొవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.అప్పలరాజు, వి.బాబ్జిరావు, శ్యామ్‌సన్, కె.వి.రమణ, ఎఐటియుసి నాయకులు కె.సంహాద్రి, పడాల గోవింద్‌లు పాల్గొన్నారు.

# మహిళల కీళ్ల శస్త్ర చికిత్సపై అవగాహన

## మహిళా దినోత్సవం సందర్భంగా గోడపత్రిక ఆవిష్కరణ .. జాయింట్ కలెక్టర్ సృజన







విశాఖపట్నం : నేటి మహిళలు భారత సమాజంలో ఇంటిలోనూ మరియు బయట ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారికి ఈ అభివృద్ధి, నిత్య కార్యక్రమాలలో అనేక రుగ్మతలు అవరోధంగా మారుతున్నాయి.

అందులో ముఖ్య భాగమైనది వివిధ కీళ్ల నొప్పులు. దీనినే ర్హుమోటోలాజికల్ అని అంటారని విశాఖ నగర జాయింట్ కలెక్టర్ సృజన పేర్కొన్నారు.

శనివారం క్యు 1 ఆసుపత్రిలో దీనికి సంబంధించి పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహజంగా స్త్రీలలో వయస్సు పెరిగిన తర్వాత మోకాళ్ల అరుగుదల ప్రారంభమై, నడక, మెట్లు ఎక్కడం, దిగడం తదితర పనులు భారంగా జరుగుతుంటాయని ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ టి. రమణ మూర్తి మాట్లాడుతూ అధిక శ్రమ వలన మోకాళ్ల చిప్పలు అరిగిపోవడం, నొప్పి, వాపు, రాపిడి వలన కరేల్ కరేల్ మని శబ్దం వస్తుండడంతో అనేక బాధలకు గురవుతుంటారు.

ఈ బాధ నివారణ కేవలం శస్త్ర చికిత్స లేదా మోకాళ్ల కీళ్ల మార్పిడి ద్వారా మాత్రమే సాధ్యమౌతుందన్నారు.

ఇందులో గమనించదగ్గ విషయమేమిటంటే పురుషుల మోకాళ్ల కంటే స్త్రీల మోకాళ్లకు వ్యత్యాసం బాగా ఉంటుంది. ప్రత్యేకించి లింగ నిర్ధారిత మోకాళ్లు కూడా తమ వద్ద లభ్యమౌతున్నట్లు తెలిపారు.

మహిళా దినోత్సవం సందర్భంగా జరుగు ఉమెన్స్ ఆర్థ్రైటిస్ జాయింట్ రీప్లేస్‌మెంట్ అవేర్‌నెస్ క్యాంపుపై అవగాహన కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ సృజన నిర్వహించారు. ప్రతీ మహిళా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ రమణమూర్తి నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

# టీడీపీ పాలనలో మహిళాసాధికారతకు పెద్దపీట

## మంత్రి పరిటాల సునీత



పెందుర్తి: మినిస్టర్ పరిటాల సునిత ( పెందుర్తి ) మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమా శాఖ మంత్రి పరిటాల సునిత అన్నారు. విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మహిళ ప్రగతి కేంద్రంలో డ్వాక్రా మహిళలతో సమావేశమయి వారి అభ్యున్నతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పరిటాల సునిత మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి డ్వాక్రా మహిళ తన కుటుంబాన్ని ఆర్థికంగా అదుకోవడానికి ప్రతి నెల కనీసం 10 వేలు రూపాయులు సంపాదించుకునేలా తగిన చేయూత అందిస్తూ న్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి డ్వాక్రా మహిళ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. ఆనంతరం ఆమె పెందుర్తిలో ఉన్న అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు అన్నప్రాశన నిర్వహించారు. ఆ తరువాత బాలింతలకు సామూహిక సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, అంగన్‌వాడి జిల్లా స్దాయి అధికారులు, డి.ఆర్.డి.ఏ అధికారులు పాల్గోన్నారు.

# ఎపికి బిజెపి, టిడిపి మోసాన్ని ఖండించండి

- ప్రత్యేకహోదా, విభజన హామీల అమలుకై కొవ్వొత్తుల ప్రదర్శన, నిరసన కార్యక్రమం
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి కె.లోకనాధం

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హక్కులు, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ 20 ఫిబ్రవరి 2014న రాజ్యసభ సాక్షిగా ఇచ్చిన హామీలు, 2014 ఎన్నికల వేళ భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ మెనిపెస్టోలో పొందుపరిచిన అంశాలు నాలుగు సంవత్సరాలు పూర్తి కావొస్తున్నా ఇప్పటికి అమలుకు నోచుకోలేదని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి కె.లోకనాధం విమర్శించారు. ఈ సందర్భంగా జగదాంబ సిపిఎం ఆఫీసులో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.నరసింగరావు, మాజీమంత్రి కొణతాల రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, జిల్లా కార్యదర్శి డా॥ బిం.గంగారావు, నగర నాయకులు విఎస్.పద్మనాభరాజు తదితరులు సంఘీభావ కొవ్వొతుల ప్రదర్శన నిర్వహించారు.

చట్టపరంగా హామీల అమలుకై పోరాడాలని లేకుంటే ఏపీ శాశ్వతంగా నష్టపోతుందన్నారు. ఈ తరుణంలో ఏకైక ఎజెండాతో సమిష్టిగా పోరాడని పక్షంలో భావితరాలు మనల్ని క్షమించవని సూచించారు. ఉత్తరాంధ్ర జనఘోష కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా వినిపించడంలో భాగంగా చేపడుతున్న కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమానికి ప్రజాసంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, విద్యార్థి, యువజన. మహిళా, కార్మిక, రైతు, ఉద్యోగ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కవులు, కళాకారులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, మేధావులు, న్యాయవాదులు తరలి రావాలని సిపిఎం పార్టీ పిలుపునిచ్చిందని వారు పేర్కొన్నారు.

### జిల్లా ఆరోగ్య ముఖచిత్రం 'హెల్త్ బులెటిన్' -

# రాష్ట్రంలో ప్రతి జిల్లాలో విడుదలకు ఏర్పాట్లు

## జిల్లా కేంద్రంలో నేడు విడుదల చేయనున్న కలెక్టర్



విజయనగరం : జిల్లాలో వైద్య ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో భాగంగా ప్రతి నెలా జిల్లాలో హెల్త్ బులెటిన్‌లు విడుదల చేయనుంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు మార్చి 4వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు రాజధాని అమరావతిలో ప్రారంభించనుండగా జిల్లా స్థాయిలో కలెక్టర్ వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదే సమయంలో ప్రారంబిస్తారు.

ఇకపై గ్రామస్థాయి నుండి ప్రతినెలా హెల్త్ బులెటిన్ రూపొందించి విడుదల చేయనున్నారు. గ్రామ జనాభా, ఆ గ్రామంలో తాగునీటి వనరులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, రక్తపోటు, జ్వరపీడితుల వివరాలు, గ్రామంలో ఆరోగ్య సేవలు పొందిన వారి వివరాలు, చంద్రన్న సంచార చికిత్స, ఎన్టీఆర్ వైద్యపరీక్షలు, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు ఆ నెలల్లో పొందిన వారి వివరాలను అందుబాటులోకి తేనున్నారు. ప్రతి నెలా హెల్త్ బులెటిన్ తయారు చేయడంతోపాటు ఆ బులెటిన్‌పై సమీక్ష కూడా వుంటుంది. ఏయే ప్రాంతాల్లో ఏయే రకాల ఆరోగ్య సమస్యలు అధికంగా వున్నాయో గుర్తించి వాటి నియంత్ర ణకు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నారు.

# భోగాపురం విమానాశ్రయానికి అప్పన్న పేరు పెట్టాలి



విశాఖపట్నం : ఉత్తరాంధ్ర జిల్లాల్లో విశాఖ మహా నగరానికి దగ్గరగా ఉన్న భోగా పురంలో నిర్మిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి ఉత్తరాంధ్ర ఇలవేల్పు అయిన శ్రీ వరహాలక్ష్మి నరసింహ స్వామి దేవాలయం దగ్గరలో ఉన్నది. అందువలన నూతనంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి శ్రీ సింహాద్రి అప్పన్న అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేయాలని కోరుతూ శ్రీ సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య, మాధవధార, విశాఖపట్నం వారు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు పైడికొండల మాణిక్యాల రావుకు వినతిపత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రచార సమాఖ్య తరపున ఈ విషయాన్ని దసపల్లా హోటల్‌లో ఉన్నటువంటి మంత్రివర్యులకు తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని మంత్రివర్యులు పరిశీలించి ఇంతటి మంచి కార్యక్రమం చేసిన కమిటీ వారిని అభినందించారు. తదుపరి ఈ విషయాన్ని భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు అశోక్‌గజపతిరాజు కు తెలియపరుస్తానని సమాఖ్య వారికి తెలిపారు.

# జర్నలిస్టుల ఇళ్ల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

## ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు





విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం సీతమ్మధారలోని నార్లవెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ అర్బన్ కమిటీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విషయమై వెనుకడుగు వేస్తే ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సి ఉంటుందని హెచ్చరించారు. జర్నలిస్టుల ఇళ్ల విషయమై ఉద్యమాలకు వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తెచ్చి త్రిబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు.

అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, చిన్న పత్రికలను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ బి.ప్రభాకరశర్మ, ఉపసంపాదకుల అసోసియేషన్ అధ్యక్షులు జి.జనార్ధనరావు పాల్గొనగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్ స్వాగతోపన్యాసం చేశారు.

### ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖ యూనిట్ నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగరశాఖ నూతన అధ్యక్షులుగా పి.నారాయణ్ మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ఎం.అనురాధ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డి.రవికుమార్, కోశాధికారిగా ఎ.సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా ఎం.కె.ఎం.సునీల్, వై.రామకృష్ణ, బండారు శివప్రసాద్, మురళీకృష్ణ, మంగు శ్రీనివాసరావు, నారాయణ రాజు, గోపీ కృష్ణ, కె.సత్యనారాయణ, పి.సూర్య ప్రసాద్, దాడి రవికుమార్, సంయుక్త కార్యదర్శులుగా టి.బంటయ్య, ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, ఎల్.శ్రీనివాస్, శ్రీనివాసరావు, భాస్కర్, గొడబ రాంబాబు, ఎం.ఎ.ఎన్.పాత్రుడు, ఎం.ఉదయ్ కుమార్, ఐ.పి.నగేష్, కార్యవర్గ సభ్యులుగా కృష్ణవేణి, ప్రభాకర్, చిన్ని కృష్ణ, జి.ఎల్.ఈశ్వరరావు, విజయకుమార్, చింతా ప్రభాకరరావు, కృష్ణమూర్తి నాయుడు, శివరాంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# రఘు విద్యాసంస్థల్లో చక్రవ్యూహ్-2918

విశాఖపట్నం : రఘు విద్యా సంస్థల నిర్వహణలో రెండు రోజుల మేధో, సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవం చక్రవ్యూహ్ 2018ను శనివారం ఉదయం విద్యాసంస్థల చైర్యన్ కలిదిండి రఘు ప్రారంభించారు. శనివారం ఉదయం నుంచి కళాశాలలో పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, రోబోటిక్ పోటీలు, వర్క్‌షాప్, రంగోలి, ఐఓటి, లాజిక్ క్రేకర్,ఇ వేస్ట్‌తో కళారూపాలు తయారు చేయడం వంటి విభిన్నకార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతూ, సృజనను వెలికితీసే విధంగా కార్యక్రమాల నిర్వహణ జరిపారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు ఇండియన్ ఐడల్ రేవంత్ హాజరయ్యాడు. తన గళంతో తెలుగు, బాలీవుడ్ సినీ గీతాలను ఆలపించి అలరించాడు. రేవంత్‌తో విద్యార్థులు సైతం గళం కలిపారు. కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సాంస్కృతిక వేదికపై రాక్‌బాండ్, గీతాలాపన, నృత్య పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

రెండు రోజుల వార్షిక కార్యక్రమంలో తమ విద్యాసంస్థల విద్యార్థులతో పాటు ఇతర కళాశాలల విద్యార్థులు పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.

## దళిత గర్భిణీలకు సీమంతాలు

నర్సీపట్నం : తెలుగుతేజం కార్యక్రమంలో భాగంగా ఘనంగా దళిత గర్భిణీలకు ఘనంగా సీమంతాలు చేశారు. శనివారం మండలంలోని చెట్టుపల్లి ఎస్సీకాలనీలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, ఎంపిపి సుకల రమణమ్మ తదితరులు టిడిపి నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు హాజరయ్యారు. చెట్టుపల్లి, ధర్మసాగరం, ఒఎల్‌పురం తదితర గ్రామాలకు చెందిన దళిత గర్భిణీలకు సీమంతాలు చేశారు. చంద్రన్న ముందడుగు కార్యక్రమలో భాగంగా దళితులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడమే ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలియజేశారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసి వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

ఈస్ట్ కోస్ట్ రైల్వే
అద్దెకు వాహనము
ప్రకటన నెం.: eT-HQ-WAT-36-2018
తేదీ. 26.02.2018
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్/ఎస్టేట్-I/ వాల్తేరు మరియు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ / ఎస్టేట్-II / వాల్తేరు వారి వాడకం కొరకు 01 (ఒకటి) రోడ్ వాహనము (మల్టీ యుటిలిటీ వాహనం) టాటా సుమో / క్వాలీస్ / స్కార్పియో / బొలేరో లేదా తత్ సమానమైనటు వంటిది 24 నెలలు కాలంనకు అద్దెకు సరఫరా చేయుట.
పని విలువ సుమారు: ₹ 6,85,207.20, బయానా: ₹ 13,710/-. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-. పని పూర్తి చేయు కాలం: 24 నెలలు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 12.04.2018న 1330 గంటలకు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి సరైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్తేరు
PR-756/I/17-18

# విజయభాను సంపాదకీయం

## వైరి దేశాల సఖ్యత

అమెరికా పోటీగా చైనా ఆయుధ వ్యవస్థను పెంచుకుంటుంది. ఈ పరిణామం అనివార్యంగా భారత్‌పై పడుతుంది. ఇక ఈ పోటీకి అంతం ఎప్పుడూ ఉండదు. ఆయుధాల ద్వారా భద్రత చేకూరుతుందనే తప్పుడు ఆలోచనా ధోరణి నుంచి బయటపడినప్పుడే ప్రపంచానికి ఈ ముప్పు తప్పుతుంది. నాటో రక్షణ వ్యవస్థలకు దొరుకకుండా లక్ష్యాన్ని ఛేదించే కొత్తరకం క్షిపణులను తయారు చేసుకున్నట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించడంతో పెద్ద రాజ్యాల మధ్య మళ్ళా ఆయుధపోటీ తీవ్రమవుతుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా విధానం వల్ల మళ్ళా ప్రచ్ఛన్నయుద్ధం తలెత్తే ప్రమాదం ఉందని అమెరికా శిబిరంలోని వారు వ్యాఖ్యానిస్తున్నారు. కానీ పుతిన్ మాత్రం అమెరికా విధానమే తాము కొత్త ఆయుధాలు రూపొందించుకోవడానికి ప్రేరేపించిందని ఆరోపించారు. పుతిన్ వెల్లడించిన వివరాల ప్రకారం- రష్యా రూపొందించుకున్న కొత్త క్షిపణి అణుశక్తితో తక్కువ ఎత్తులో ప్రయాణిస్తుంది. అమెరికా రక్షణ వ్యవస్థకు దొరుకకుండా సాగడమే కాకుండా, ఎంత దూరమైనా ప్రయాణించగలదు. ఆకాశం నుంచి ఉల్క మాదిరిగా దూసుకువచ్చే మరో క్షిపణి ధ్వని కన్నా అనేక రెట్లు వేగంగా ప్రయాణించగలదనీ, అజేయమైనదని పుతిన్ వివరించారు. రష్యా పార్లమెంటులో ఈ వివరాలను వెల్లడించిన పుతి న్, ఈ సందర్భంగా వీడియో ద్వారా క్షిపణులను ప్రదర్శించారు. రష్యా అధ్యక్ష ఎన్నిక ఈ నెల పద్దెనిమిదవ తేదీన జరుగనుంది. ఈ ఎన్నిక నేపథ్యంలో ప్రజాభిమానం పోగు చేసుకోవడాని కి పుతిన్ ఈ క్షిపణుల కథనాన్ని వినిపించారని అమెరికా శిబిరం అంటూనే, రష్యా విధానం ఆయుధ పోటీని పెంచేదిగా ఉందని కూడా తప్పు పడుతున్నది. పుతిన్ రష్యాలో బలమైన నాయకుడిగా అవతరించారు. రాబోయే ఎన్నికలలో ఆయన గెలుపు దాదాపు ఖాయమనే అభిప్రా యం వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో నిరాధారమైన కథనాలు వినిపించవలసిన అవసరం పుతిన్‌కు లేదు. పైగా అగ్రరాజ్యమైన అమెరికాను రెచ్చగొట్టే, కీలకమైన ప్రకటనలను అంత అలవోకగా చేస్తారని ఊహించలే ము. పుతిన్ చెబుతున్న కొత్తరకం క్షిపణులు ఇంకా అమ్ముల పొది లో చేరనప్పటికీ, చివరి దశ తయారీలోనైనా ఉండి ఉంటాయని భావించవచ్చు. ఇప్పటికే భూగోళాన్ని అనేకసార్లు సర్వనాశనం చేయగలిగే ఆయుధాలు కుప్పలుతెప్పలుగా ఉన్నా యి. ఈ పరిస్థితుల్లో రష్యా మళ్ళా కొత్తరకం క్షిపణులను తయారు చేయడం సమర్థనీయం కాదు. కానీ ఈ ఆయుధ పోటీ పెరుగడంలో అమెరికా బాధ్యత కూడాఉన్నది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో, ఆ తరువాత ఆయుధ వ్యవస్థ తగ్గింపు ఒప్పందా లు కుదిరాయి. ఈ నిరాయుధీకరణ పరిణామాన్ని మరింత ముందుకు తీసుకుపోతే బాగుండేది. క్షిప ణి ప్రయోగ వ్యవస్థల తగ్గింపు కోసం 1970 దశకంలోనే వ్యూహాత్మక ఆయుధాల పరిమితి చర్చలు (సాల్ట్) సాగి రెండు ఒప్పందాలు కుదిరాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో ఇదొక పెద్ద ముందడుగుగా చెప్పు కోవచ్చు. 1986లో రెక్జవిక్‌లో అమెరికా అధ్యక్షుడు రీగన్, సోవియెట్ యూనియన్ అధినేత గోర్భచేవ్ సమావేశమైన నేపథ్యంలో దీర్ఘశ్రేణి వ్యూహాత్మక ఆయుధాలు తగ్గించుకోవడం సాధ్యమయ్యేదే. కానీ అమెరికా క్షిపణి నిరోధక వ్యవస్థపై పరిశోధనలు మొదలుపెట్టడం వివాదాస్పదమైంది. ఆ తర్వాత 1990 దశకం ఆరంభంలో వ్యూహాత్మక ఆయుధ తగ్గింపు ఒప్పందాలు (స్టార్ట్1, స్టార్ట్ 2) కుదిరాయి. సోవియెట్ యూనియన్ విచ్ఛిన్నమైనా, అణ్వాయుధాలు గల రష్యా, మూడు రిపబ్లిక్‌లు నిరాయుధీకరణ స్ఫూర్తిని కొనసాగించాయి. ప్రచ్ఛన్నయుద్ధం కూడా ముగిసినందువల్ల ఆయుధ పోటీ సమసిపోతుందనే అభిప్రాయం నెలకొన్నది. కానీ మళ్ళా ఆయుధ పోటీ కొత్త రూపం సంతరించుకొని ముందుకురావడం ఆందోళనకరం. రష్యా తాజాగా కొత్త క్షిపణులను తయారుచే యడం గతంలో కుదిరిన నిరాయుధీకరణ ఒప్పందాలను ఉల్లంఘించడమేనని అమెరికా విమర్శిస్తున్నది. కానీ అమెరికా క్షిపణి నిరోధక వ్యవస్థను నిర్మించుకోవడం వల్లనే తాము దానికి అతీతమైన క్షిపణి వ్యవస్థను వృద్ధి చేసుకోవలసి వచ్చిందని పుతిన్ విమర్శించడం గమనార్హం. ఆయుధాలు భద్రత కల్పించినట్టు కనిపిస్తుంది కానీ, ఈ ఆయుధ పోటీ పెరిగే కొద్దీ ప్రమాదం పెరుగుతుంది. అమెరికా, రష్యా, చైనా మొదలైన పెద్ద దేశాలు ఈ భారీ ఆయుధ సంపత్తి తమకు భద్రత కల్పించలేదని గ్రహించాలె. ఎప్పుడూ ఒక దేశాన్ని మించి మరో దేశం ఆయుధాలను తయారుచేస్తూనే ఉంటుంది. ఈ పోటీ ఒక దగ్గర ఆగదు. ఆకాశంలో గూఢచార ఉపగ్రహాలు తిరుగుతున్నాయి. సముద్రంలో జలాంతర్గాములు తిరుగు తున్నాయి. ఖండాంతర క్షిపణులు తయారయ్యాయి. వీటికి రక్షణ వ్యవస్థలు ఏర్పడ్డాయి. తాజాగా రక్షణ వ్యవస్థలకు అతీతమైన క్షిపణులు తయారయ్యాయి. రెండు శిబిరాలు ఆయుధ పోటీకి దిగినట్టే, ప్రతి ప్రాంతంలో వైరిదేశాల మధ్య ఆయుధ పోటీ ఉంటుంది.

## ఉద్యోగుల కుమ్మక్కుతోనే కుంభకోణం : పీఎన్‌బీ ఎండీ



న్యూఢిల్లీ : ఉద్యోగులు కుమ్మక్కుకావడంతోనే కుంభకోణం జరిగిందని పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) ఎండీ సునీల్ మెహతా ఈడీ ఎదుట అంగీకరించారు. ఇటీవల మెహతాను ఈడీ అధికారులు దాదాపు ఆరుగంటల పాటు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మోహతా మాట్లాడుతూ వ్యవస్థీకృత లోపాలు, విధానాలు కుప్పకూలడం వల్ల కోర్ బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్, స్విఫ్ట్ ఇంటర్ బ్యాంక్ మెస్సేజింగ్ వ్యవస్థల మధ్య సరైన అనుసంధానం లేదని తెలిపారు. దీంతోపాటు ఎల్‌వోయూ ఎన్ క్యాష్ అయ్యే సమయంలో ఎటువంటి అలర్ట్‌లు వచ్చే అవకాశం లేకపోవడం కూడా కుంభకోణానికి మరో కారణమని అన్నారు.

బ్యాంక్ ఎండీకి కనీస సమాచారం లేదు..

2017లో పదవీ బాధ్యతలు చేపట్టిన మెహతాకు బ్యాంకులో అంతర్గతంగా ఏం జరుగుతోందో కనీస సమాచారం లేదని మెహతా ఈడీకి తెలిపారు. తనకు ఈ మోసం గురించి జనవరి 3వ తేదీన మాత్రమే తెలిసిందని పేర్కొన్నారు. ఇద్దరు అధికారులు బ్యాంకుకు సమాచారం లేకుండానే నగదును బదిలీ చేశారని.. దీనిపై అంతర్గత దర్యాప్తును నిర్వహించి జనవరి 29న సీబీఐకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. దీనిలో ముంబయి బ్రాంచికి చెందిన ఇద్దరు జూనియర్ అధికారులను బాధ్యులుగా గుర్తించినట్లు చెప్పారు. దీంతో ఈడీ అధికారులు ఈ వాంగ్మూలాన్ని బలపరిచే పత్రాలను సమర్పించాలని మెహతాకు సూచించారు. దీనిపై ఈడీ అధికారులు స్పందిస్తూ 2016 ఆగస్టు నుంచి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన హెచ్చరికలు, అప్రమత్త సందేశాలను కూడా పరిశీలిస్తామని తెలిపారు. అలర్ట్‌లు వచ్చే వ్యవస్థ లేకపోవడంపై పీఎన్‌బీ ఎప్పుడూ స్పందించి చర్యలు తీసుకోలేదా అని ఈడీ ప్రశ్నించింది.

మరోపక్క మోదీ, చౌక్సీ కంపెనీలకు అత్యధికంగా భారతీయ బ్యాంకులకు చెందిన విదేశీ శాఖల నుంచే అప్పులు పుట్టాయి. పీఎన్‌బీ కుంభకోణానికి 2011లో బీజాలు పడ్డాయి. కానీ, ఉద్యోగులు నగదు లావాదేవీలను కోర్ బ్యాంకింగ్ వ్యవస్థలో నమోదు చేయకపోవడంతో కుంభకోణం పెరిగిపోతూ వచ్చింది.

## దయచేసి..నన్ను సెహ్వాగ్‌తో పోల్చకండి!



దిల్లీ: ఓపెనర్‌గా బరిలోకి దిగి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించిన ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్. డాషింగ్ ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అలాంటి ఆటగాడితో తనని పోల్చవద్దని కోరుకుంటున్నాడు యువ ఆటగాడు మయాంక్ అగర్వాల్. విజయ్ హజారే టోర్నీలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన మయాంక్ ఏకంగా 723 పరుగులు సాధించి అందరి దృష్టినీ ఆకర్షించాడు. దీంతో అందరూ అతన్ని సెహ్వాగ్‌తో పోల్చడం మొదలుపెట్టారు. దీనిపై అతడు తాజాగా స్పందించాడు.

ఒకరితో పోల్చుకునే స్థాయికి నేను ఇంకా రాలేదు. దయచేసి నన్ను వీరేంద్ర సెహ్వాగ్‌తో పోల్చకండి. సెహ్వాగ్ ఓ దిగ్గజ ఆటగాడు. నన్ను అతనితో పోల్చడం సరికాదు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో నేను కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాను. అదృష్టవశాత్తూ ఇదే ఫ్రాంఛైజీకి సెహ్వాగ్ మెంటార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కాబట్టి అతడి నుంచి నేను విలువైన సలహాలు పొందుతాను. సెహ్వాగ్ బ్యాటింగ్ చేసే తీరు చూడటం అంటే నాకు చాలా ఇష్టం. స్పిన్నర్లను ఎదుర్కొనే శైలి నాకు ఇంకా బాగా నచ్చుతుంది. మానసికంగా దృఢంగా ఎలా ఉండాలి, గేమ్‌ను ఎలా ఎంజాయ్ చేయాలో సెహ్వాగ్ నుంచి నేర్చుకుంటా. భవిష్యత్తులో ఇది నాకు ఎంతో ఉపయోగపడుతుంది అని మయాంక్ తెలిపాడు.

విజయ్ హజారే ట్రోఫీలో మయాంక్ ప్రతిభ చూసి అందరూ శ్రీలంకలో జరగబోయే ముక్కోణపు టీ20 టోర్నీకి ఎంపికవుతాడు అని ఊహించారు. కానీ, అతడికి నిరాశే మిగిలింది.

## విమానంలో హోలీ సంబరాలు



దిల్లీ: సాధారణంగా పండగలు, ప్రత్యేక రోజుల్లో ప్రయాణికులను ఆకట్టుకునేందుకు విమానయాన సంస్థలు ఆఫర్లు ప్రకటిస్తాయి. హోలీ సందర్భంగా కూడా పలు ఎయిర్‌లైన్లు టికెట్లపై ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటించాయి. అయితే వీటితో పాటు విమానాల్లో హోలీ సంబరాలు కూడా చేసుకున్నాయి. ఆ సంబరాలు అంబరాన్నంటాయి.

హోలీని పురస్కరించుకుని బడ్జెట్ విమానయాన సంస్థ స్పైస్‌జెట్.. దిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక మ్యూజిక్ షో ఏర్పాటు చేసింది. విమానంలోనూ పాటలు పెట్టగా స్పైస్‌జెట్ సిబ్బంది, కొందరు ప్రయాణికులు చిందులు వేశారు. ఇక మరో విమానయాన సంస్థ ఇండిగో తమ ప్రయాణికులతో హోలీ వేడుకలు జరుపుకొంది. సిబ్బంది, ప్రయాణికులు ఒకరికొకరు రంగులు చల్లుకుని సంబరాలు చేసుకున్నారు. విస్తారా కూడా హోలీ సందర్భంగా విమానాల్లో ప్రత్యేక ఆహార పదార్థాలను అందించింది.

అభినందించిన ఆనంద్ మహీంద్రా

స్పైస్‌జెట్ మ్యూజిక్‌షోను మహీంద్రా అండ్ మహీంద్రా ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అభినందించారు. ప్రయాణికుల జీవితాల్లో ఆనందాల రంగులను తీసుకొచ్చారు. లిటిల్ మస్తీ.. లిటిల్ ధమాకా.. ఆనందంగా గడిపితే అందరి జీవితాల్లోనూ ప్రతిరోజూ హోలీనే అంటూ ఆయన ట్వీట్ చేశారు. స్పైస్‌జెట్ విమానంలో నృత్యాలు చేస్తున్న వీడియోను పోస్టు చేశారు.

## కవి సమయం

### మలినం లేని మనిషి

మలినం లేని మనిషికి మాధుర్యం చిలికింది
కరాబు లేని మనసుకు ఖరీదు యెంతుంది
నబాబు గారికి 'సలామ్' చేసే మనసుంది
హత్తుకు పోయే మనసుకు
ప్రేమే సమాజ మంటుంది.
తలారులైనా... బికారులైనా...
తపస్సు చేసే మనిషికి ప్రేమతో మనసుంది
కసింత మనసున్నా...
మరింత మనసున్నా...
కబీరు ప్రేమే పరమాత్మ అంటుంది;
కబీరు ప్రేమే లోకంలో ఉంటుంది.
ఖజాన విలువుంది - బోగాలంటుంది
మనసున నిలిచే - దైవం ఏమంది;
ఖజాన మోసే మనిషికి - బరువే కానుంది
శ్రమతో మనిషికి - దైవం తోడుంది.
ప్రేమ మనసుతో త్యాగం చేసి,
మనిషే సజీవి ఏసు;
చిరునగవులు చిందించి,
శ్రీ కృష్ణుని ప్రేమే సెలయేరు;
సేవకు శ్రమించి - థెరీస మహతల్లి
పునీత పుడమిన పుట్టిన భాగ్యం - ప్రేమను చూపించి.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం.9290839512

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి : తదియ రా. 2.59
హస్త రా. 10.10 వ.ఉ. 6.38ల 8.13

ఆదివారం
04-03-2018

a **మేషం** : ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. b **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. c **మిథునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. d **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. e **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. f **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. g **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. h **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. i **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..j **మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. k **కుంభం** :గృహంలో నూతన వస్తువులను అమర్చు కోగలుగుతారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. L **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## సంకీర్తన

### కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించినట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.

### శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# వన్యప్రాణులను రక్షించుకోవాలి

**డిఎఫ్ఓ శేఖర్‌బాబు**



నర్సీపట్నంః ప్రపంచ వన్య ప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సీపట్నంలో డిఎఫ్ఒ శేఖర్‌బాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో వన్య ప్రాణులను సంరక్షిద్దాం.. పర్యావరణ సమతూల్యతను కాపాడుదామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిఎఫ్ఒ శేఖర్‌బాబు మాట్లాడుతున్న ప్రతీ ఏడాది మార్చి 3న ప్రపంచ వన్యప్రాణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అంతరించిపోతున్న పులులు, సింహాలను సంరక్షించుకోవాలన్నారు. దేశం మొత్తం మీద 2200 పులులు ఉన్నాయని, వాటి సంరక్షణ కేంద్రాలు 50 ఉన్నాయన్నారు. ఏపిలో నాగార్జునసాగర్‌లో ఒకటే ఉందని, దానిలో 40 పులలు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కేడిపేట ఫారెస్ట్ రేంజర్ మహ్మద్ షఫీ పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం కొనసాగుతున్న దీక్షలు



నర్సీపట్నంః సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద శనివారం కూడా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి మాట్లాడుతూ మసి పూసి మారేడు కాయ మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ప్రత్యేక ప్యాకేజిని ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసిందన్నారు. మోదీ, చంద్రబాబునాయుడు సఖ్యత చూసి ఆంధ్రప్రదేశ్‌కు ఏదో వెలగబెడతారని ఆశించిన ప్రజలకు చేదు అనుభవమే ఎదురైందన్నారు. ప్రత్యేక హోదా వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ప్రత్యేక హోదా వస్తే అనేక వెసులబాట్లు వస్తాయన్నారు. ప్రత్యేక హోదా వచ్చే వరకు ఉద్యమాన్ని విడనాడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు డి.సత్తిబాబు, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు యర్రంశెట్టి పాపారావు, సిపిఐ నాయకులు శ్రీనివాస్, చౌదరి, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహవంతమైన వాతావరణంలో హాకీ పోటీలు

యలమంచిలి రూరల్ః యలమంచిలి రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో క్రీడాకారుడు చంద్రశేర్ స్మారక హాకీ టోర్నీ పోటీలు ఉత్సాహవంతమైన వాతావరణంలో జరుగుతున్నాయిన. లీగ్ పద్ధతిలో ఆరు జట్ల బాలబాలికలను మిక్సిడ్ టీమ్‌గా ఏడుఏ సైడ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ క్రీడలను వీక్షించేందుకు దూర ప్రాంతాల నుంచి ప్రజలు భారీ ఎత్తున వస్తున్నారు.

# వేసవిలో తాగునీటి కి సమస్య లేకుండా చర్యలు

**జెఇ విశ్వతేజ**

కొయ్యూరుః వేసవిలో తాగునీటి సమస్య లేకుడా చర్యలు తీసుకుంటున్నట్లు మండల తాగునీటి సరఫరా విభాగం జెఇ విశ్వతేజ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పంచాయతీలో ట్యాంకు ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి సరఫరా చేసేందుకు మోటార్లను మరమ్మత్తులకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా వెంటనే మరో మోటారు అమర్చేందుకు సిద్దంగా ఉంచినట్లు తెలిపారు. అలాగే మండలానికి అతి దూరంలో ఉన్న పంచాయతీలు మఠంభీమవరం, యు.చీడిపాలెం పంచాయతీలలో గిరిజనులు వాగునీరు తాగి అనేక రోగాలకు గురి అవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో బోర్లు తవ్వే లారీ మార్గం ద్వారా వీలైన ప్రదేశాలలో బోరు బావులు తవ్విస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఎం.భీమవరం పంచాతయీలో వాలుగూడెం, ఉడత, యు.చీడిపాలెం పంచాయతీలో పుటకోట, కప్పకోట,మంప పంచాయతీ ఆర్.దొడ్డవరం, పి.గంగవరం తదితర ప్రాంతాల్లో బోరు బావులు తవ్వడం జరిగిందన్నారు. వీటికి వాటర్ స్కీమ్ నిధులు కోటి 10లక్షల నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

# పశువులకూ ఆధార్



రావికమతంః పశువులకూ ఆధార్ నెంబర్ కేటాయించే వినూత్న కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. పశుసంజీవని పథకంలో భాగంగా ఇనాఫ్ పేరుతో పాడి ఆవులు, గేదెలకు 12 అంకెలతో కూడిన పసుపురంగు బిల్ల(ట్యాగ్)ను అమర్చే కార్యక్రమానికి గత ఏడాది జూన్‌లో కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇనాఫ్ పేరుతో మొబైల్ యాప్‌ను కూడా రూపొందించి కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియపరుస్తోంది. ట్యాగ్‌లోని 12 అంకెల ఆధారంగా పశువు పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆ పశువు ఎప్పుడు ఎక్కడ పుట్టింది, ఏ జాతికి చెందినది. దాని యాజమాని ఎవరు, ఇంత వరకు ఎన్ని ఈతలు ఈనింది. ఎన్ని పాలు ఇస్తుంది. ఏమైనా జబ్బులు సోకి చికిత్స పొందినదా, ఎంత విలువ చేస్తుంది ఇలా పశువులకు సంబంధించి పూర్తి సమాచారం అందులో పొందుపరుస్తారు. ఎవరైనా పశువును కొనాలనుకుంటే దానికున్న నంబర్ ఆధారంగా పెద్దగా వ్యయప్రయాసాలు లేకుండానే ఆన్‌లైన్‌లో వివరాలు తెలుసుకోవచ్చు.

# మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

రోలుగుంటః మండలంలోని 12 పంచాయతీల్లోనూ కొత్తగా మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు నిరుద్యోగుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు జేసి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. మండలంలోని అడ్డసరం, గుండుబాడు, జానకిరాంపురం, జానకిరాంపురం అగ్రహారం, కంచుగుమ్మల, కొండపాలెం, కొవ్వూరు, కుసర్లపూడి, ఎంకె.పట్నం, ఎన్.కొత్తూరు, నిండుగొండ, వడ్డిప గ్రామాల్లో కేంద్రాల ఏర్పాటుకు ఈ నెల 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏదైనా డిగ్రీతో పాటు స్థానిక నివాసి అయి ఉండి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారు ఇందుకు అర్హులని చెప్పారు.

# మహిళా వ్యాధుల పట్ల అవగాహన అవసరం



విజయనగరం: మహిళల వ్యాధులపట్ల అవగాహన అవసరమని, వారి ఆరోగ్యంపై నిత్యం వైద్యశిబిరాలు, ఉచిత పరీక్షలకు వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావటం ముదావహమని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజక్ట్ డైరక్టర్ లక్ష్మునాయుడు అన్నారు. స్థానిక వేసన్నారాయణమెట్ట (వ్యాసగిరి)లో శనివారం వికాశతరంగణి మహిళా మండలి నిర్వహించిన వైౖ, ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను పురప్కరించుకుని కార్యక్రమాలను చేపడుతున్న సంస్థప్రతినిధులు, జియర్‌ట్రస్ట్ మరిన్ని సేవలు అందించాలని తద్వారా మహిళలకు ఆరోగ్యకర జీవితాన్ని ఇచ్చినవారవుతారని అభినందించారు. సభలో సంస్థ కన్వీనర్ శకుంతల మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన రింగ్‌రోడ్‌లోని శ్రీవేంకటేశ్వర ఆలయం దగ్గర ప్రసిదధ అంకాలజిస్టు డాక్టర్ లీలావతిచే మహిళ వ్యాధులపై ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా శ్రీమహాలక్ష్మిదేవి జయంతి సందర్భంగా మెట్టమీద కోవెలలో ప్రత్యేకపూజలు చేసి 108 కలశాలతో స్థానిక పూల్‌బాగ్‌కాలనీ చేరారు.

అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద మహిళల్లో కేన్సర్, గర్భకోశ వ్యాధులపై వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ కిలాన మెహనరావు తదితర పెద్దలు, సంస్థ ప్రతినిధులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# భారీస్థాయిలో జనసేన 4 వసంతాల వేడుకలు

కాకినాడ : జనసేన పార్టీ కోశాధికారి రాఘవయ్య ఈనెల 5న జిల్లాకు రానున్నారు జిల్లాలోని పలుప్రాంతలలో పర్యటించనున్నారు ప్రధానంగా కాకినాడలో పార్టీ నేతలతో సమావేశం కానున్నారు.

ఈ నెల 14వతేదీలో జనసేన ఆవిర్భవించి నాలుగేళ్లు పూర్తవుతుంది దీంతో నాలుగేళ్ళ కాలంలో పార్టీ తీసుకున్న నిర్ణయాలతో పాటు ఇతర అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని తెలిసింది జనసేన నాలుగు వసంతాలు వేడుకలు మంగళగిరిలో భారీస్థాయిలో నిర్వహిస్తుందని సమాచారం ఈ నేపద్యంలో రాఘవయ్య రాక ప్రాధాన్యం సంతరించుకుంది వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగనున్న దృష్ట్యా సామాజిక సమీకరణాలు నలుగువాసంతల వేడుకలకు జనసమీకరణ సభ ఏర్పాట్లు వంటి వాటిని కేడర్ తో చర్చించనున్నారు

# నిత్య అన్నదాన పథకానికి లక్ష రూపాయలు విరాళం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తాడేపల్లిగూడెంకు చెందిన డా.కొండ్రెడ్డి.శ్రీనివాస్ కుమార్ ప్రతీ సంవత్సరం డిసెంబర్ 21వ తారీఖున కొండ్రెడ్డి. వెంకటరమణ, ఇందిరాదేవి పేరు మీద నిత్య అన్నదానం జరిపించవలెనని దేవస్థానం ఈవో ఎమ్ జితేంద్ర రూ.1,11,116/-విరాళముగా శుక్రవారం అందజేశారు.

# గ్రామాల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించాలి



నాతవరంః నాతవరం మండల సర్వసభ్యసమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను గుర్తించివెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. వేసవి సమీపించడంతో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ఎంఇఒ అమృతకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఏపిఎం మంగ మాట్లాడుతూ చంద్రన్న బీమా పై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. 8, 9, 10 విద్యార్థులు చంద్రన్న బీమా స్కాలర్‌షిప్‌లు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ కొండబాబు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, వైస్ ఎంపిపి చిట్టిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ అక్షరాస్యత లక్షణాలను సాధించాలి

**- జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా**

కాకినాడ:ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరం అభియాన్ పథకం ద్వారా జిల్లాకు నిర్ధేశించిన2.50లక్షల మందిలో డిజిటల్ అక్షరాస్యత ను విస్తృత స్థాయిలో అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా సూచించారు శనివారం నాడు జరిగిన జిల్లాస్థాయి పిఎమ్ జి దిషా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలోని 14 నుండి 60 సంవత్సరాల ప్రజలలో కంప్యూటర్ పరిజ్ఞానం డిజిటల్ అక్షరాస్యతలో భాగంగా స్మార్ట్ ఫోన్లు వినియోగం ఇమెయిల్స్ ఇంటర్నెట్ ప్రభుత్వ సేవల వినియోగం సమాచారాసేకరణ వంటి అంశాలపై అవగాహన కల్పించి వారిని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు ఈ కార్యక్రమం అమలుకు జిల్లాలోని గ్రామీణ మండలాల్లో ప్రతీ మండలానికి ఒక కేంద్రాన్ని గుర్తించి ఈ కేంద్రంలో డిజిటల్ అక్షరాస్యత పై శిక్షణ ఇవ్వాలన్నారు జిల్లాలో ఈ పథకం ద్వారా 17,568 మంది ఆన్ లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకున్నారని వీరిలో 16843 మందికి డిజిటల్ అక్షరాస్యత పై శిక్షణ ఇచ్చారని వీరిలో 7671మందికి ధ్రువీకరణ పత్రాలు అందచేసమన్నారు శిక్షణా కేంద్రాల ఏర్పాటుపై ప్రజలలో విస్తృత ప్రచారం చేయించాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మల్లికార్జున జిల్లా పరిషత్తు సీఈవో ఆర్ గోవిందరావు డీఈవో యెస్ అబ్రాహాము ఐసీఎస్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ బులెటిన్ విడుదల

విజయనగరం: ప్రతీనెల హెల్త్ బులెటిన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఈ నెల 4వ తేదీన అమరావతిలో బులెటెన విడుదల కానుంది. అదేవిధంగా ప్రతీ జిల్లా మంత్రి, లేదా సంబంధిత కలక్టర్ దీనిని విడుదల చేస్తారు. ఇది గ్రామస్థాయి నుంచి తయారుచేయబడింది. కాగా, గ్రామ జనాభ, ఆరోగ్య వసతి, త్రాగునీరు, మధేమేహం, బ్లడ్‌ప్లజర్, జ్వరం, తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలుఆరోగ్యసేవలు వివరాలన్ని ఉంటాయి. చంద్రన్న సంచార చికిత్స ద్వారా వైద్య సేవలు ఎన్టీఆర్ వైద్యపరీక్షలు జరుగుతాయి. ప్రతీ నెల ఈ బులెటన్ తయారుచేస్తారు. అలాగే దానిపై సమీక్షిస్తారు. దీనివల్ల గ్రామ, మండల, జిల్లా స్థాయి పరీక్షలకు ఉపయుక్తంగా ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది.

# పొలాల నుండి విద్యుత్ స్తంభాలు వేయొద్దు




రోలుగుంట : విద్యుత్ వినియోగదార్ల అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు వెళ్లి విద్యుత్ లైన్లు పొలాల నుండి కాకుండా రోడ్డు పక్కనే స్తంభాలు వేయించి లైన్లు ఇచ్చినట్లు అయితే గ్రామస్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా ఉంటుందన్నారు. మండలానికి మరో సబ్ స్టేషన్ ప్రతిపాదనలు పంపుతామన్నారు. అనంతరం నూతనంగా నిర్మాణం జరుగుతున్న పిహెచ్‌సి భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చంద్రమౌళి, ఎస్.రామకృష్ణ, ఎంపిటిసిలు, వివిధ గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం నూతన భవనం ప్రారంభం



గొలుగొండ : మండలంలో పప్పుశెట్టిపాలెం గ్రామంలో సాధారణ నిధులు రూ.9లక్షలు నిర్మాణం చేపట్టిన అంగన్వాడీ కేంద్రం నూతన భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ మండలంలో 84 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా 37 కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలు నిమిత్తం నిధులు మంజూరు చేశామన్నారు. మరమ్మత్తులకు గురైన అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మత్తులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేశామన్నారు. సొంత భవనాలు సమకూరడం వల్ల అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అనంతరం 8 మంది గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తారకవేణుగోపాల్, ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, పప్పుశెట్టిపాలెం గ్రామ సర్పంచ్ బెల్లపు రాజులమ్మ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సుర్ల బాబ్జి, ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ, అసిస్టెంట్ సిడిపిఒ జివి.రమణి, సూపర్‌వైజర్ ఐ.సత్యవతి, నాయకులు బెల్లపు కొండలరావు, లగుడు అప్పలనాయుడు, అంగన్వాడీ కార్యకర్త చిన్నారి, రమణమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా వీరభద్రుని సంబరము

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో కనుల పండుగగా శ్రీ వీర భద్రేశ్వర స్వామి వారి గరగల సంబరం జరిగింది.ఈ కార్యక్రమంను భక్తులు కనుల నిండుగా తిలకించారు.ఈ కార్యక్రమం ముత్య.నరసింహమూర్తి వారి అద్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా విఘ్నేశ్వరుని పూజ,వీర భద్రుని పూజ చేసి విభూది పండ్లను స్వామి వారిగా భావించి ఆ పండ్లను ప్రభల మధ్య నాలుగు వీధులలో ఊరేగింపుగా తీసుకువెళ్లి అనంతరం ప్రత్తిపాడు గ్రామంలో ఉన్న శ్రీ వీర భాదేశ్వర స్వామి వారి గద్ది లో అప్పగించారు.ఈ కార్యక్రమంలో ముత్య నరసింహ మూర్తి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే భగవంతుడు,కష్టమంటే వచ్చే స్వామి ఆ వీరభద్రుడు.

అటువంటి స్వామి వారి సంబరం నేను నా కుటుంబం తో చేసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది. శ్రీ వీర భద్రుని సంబరం ఎటువంటి వారైనా చేసుకోవచ్చు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముత్య సత్యనారాయణ మూర్తి,ముత్య నరసింహ మూర్తి , ముత్య సూర్య పాపారావు,సవితాల వీర వెంకటరమణ ముత్య సాయి రుషి,భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన




యానాం : బైటిల్ లాక్ నుండి జీసెస్ విగ్రహం వరకు కోట్లాది రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం ఓల్డ్‌రాజీవ్ నగర్ వద్ద బైటిల్ లాక్‌ను ఆనుకొని జీసెస్ విగ్రహం వరకు గోదావరి వెంబడి సుమారు రెండున్నర కిలోమీటర్ల దూరం రూ. 6.23 కోట్ల వ్యయంత చేపట్టే నిర్మాణ పనులకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి, పుదుచ్చేరి ప్రజాపనులశాఖ చీఫ్ ఇంజనీరు షణ్ముఖ్ సుందరం, సూపరింటిడెంట్ ఇంజనీరు సత్యమూర్తి, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి గోదావరి వెంబడి ప్రజలు వాక్‌వే చేసుకొనేందుకు వీలుగా, అలాగే సొసైటీ భూమల రక్షణగా ఈ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాపనులశాఖ ఇఇ రాందాసు, ఎఇ మేడి శెట్టి శ్రీనివాసు, దారా సుబ్బరాజు, ఎంఎ హుస్సేన్, జెఇలు కె. నాగరాజు, కె. జ్యోతిరాజు, డి. బాలరాజు, వివిద శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారుల క్యాట్‌వాక్



విశాఖపట్నం : పిల్లలో ఉన్న సృజనాత్మకను వెలికితీసేందుకు మోడల్ క్యాట్‌వాక్ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వహకులు లిటల్‌మిస్, మిస్టర్ గెలాక్సీ ఇండియా జాతీయ డైరెక్టర్ వనెంటన మిశ్రా తెలిపారు. నగరంలో రాయల్ ఫోర్ట్ హొటల్లో నిర్వహించిన లిటిల్ మిస్, మిస్టర్ గెలక్సీ పోటీల్లో చిన్నారులు పాల్గొని క్యాట్‌వాక్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 2018లో జార్జియా వద్ద నిర్వహించే బెస్ట్‌ప్రిన్స్, ప్రిన్స్ ఆఫ్ ది వరల్డ్ , టర్కీ వద్ద నిర్వహించే మోడల్, టాలెంట్ అంతర్జాతీయ పోటీలకు భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించటకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆసక్తిగల 4 నుండి 17 సంవత్సరాల బాల బాలికలు పాస్‌పోర్టు కలిగిన వారు లిటిల్ గ్యాలెక్స్ ఇండియా జి మెయిల్‌కు పంపించాలని కోరారు. మార్చి నెలలో ఈ అడిషన్స్ ముగుస్తుందని తెలిపారు. అనంతరం క్యాట్‌వాక్ మోడల్‌లో గెలుపొందిన చిన్నారులకు సర్టిఫికేట్లు, మెమోంటోలతో సత్కరించారు.

# జయకుమార్ మృతి పార్టీకి తీరని లోటు

## మండల టిడిపి నాయకులు గుత్తుల రాంబాబు



రావులపాలెం : కోరం జయకుమార్ టిడిపి పార్టీకి ఎనలేని కృషి చేసారని, నిరంతరం పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు ఎనలేనివని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీ నాయకులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి పార్టీ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు కోరం జయకుమార్ అకాల మృతికి నివాళులు అర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ జయకుమార్ పార్టీకి ఎంతో సేవ చేసారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని, మంచి నాయకుణ్ణి కోల్పోవడం మన దురదృష్టమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. అందరినీ నవ్వుతూ పలకరించే మృదు స్వభావం కలిగిన వ్యక్తని ఈ సందర్భముగా గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో గుత్తుల రాంబాబు, సిద్దిరెడ్డి శ్రీను, జక్కంపూడి వెంకటస్వామి, కుడిపూడి శ్రీను, మేడపాటి కాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతు కుటుంబానికి "హోప్" ఆసరా



ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరుకి చెందిన పేద సన్నకారు రైతు వ్యవసాయ మంగ వెంకటేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరగడంతో మంచానికి పరిమితి కావడంతో కుటుంబ పోషణ కష్టం కావడం జరిగింది. ఆ కుటుంబానికి కొంత కాలం తోడునీడగా వుండటానికి ''హోప్'' అథార్ ప్లస్ ద్వారా శనివారం రిజిష్టరీ చేసింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు కుటుంబానికి రాష్ట్ర వైయస్సార్‌సిపి సేవాదళ్ సంయుక్త కార్యదర్శి మండల కాపు సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో వెంకటేశ్వరరావు కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెలా ఆ కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు అందిస్తున్న హోప్ సంస్థకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ వుంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపు సంఘం అధ్యక్షులు చల్లా నానాజీ, గౌరవ అధ్యక్షులు, చల్లా భూషణం, కొమ్మిశెట్టి తాతారావు, ఎల్.విజయ్, కోలా నాని, డి.పి.రావు, చల్లా సతీష్, చిన్నం చిన్న, పురుషోత్తం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాధురికి రూ. 4 లక్షల ఆర్థిక సహాయం

యానాం : స్థానిక శారదా విద్యానికేతన్ స్కూల్ విద్యార్థిని మట్టా మాధురికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు 4.25 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. శనివారం శారదా విద్యా నికేతన్ కార్యాలయంలో విద్యానికేతన్ యాజమాన్యం సమకూర్చిన 3.25 లక్షలు, విద్యార్థులు సమకూర్చిన లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని మాధురికీ అందచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కె. చిన్నబాయి, హెచ్‌ఎం చిక్కాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కనకాలపేటలో పుదువై బ్యాంక్ ప్రారంభం



యానాం : ప్రజలకు బ్యాంకు సేవలు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా గ్రామీణ ప్రాంతమైన కనకాలపేటలో పుదువై బ్యాంకు బ్రాంచిని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ప్రారంభించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోనా కొండబాబు, ఇంటికి సమీపంలో ఏర్పాటుచేసిన నూతన బ్యాంకు కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కనకాలపేటలో మాదిరిగా సావిత్రినగర్‌లో మరో బ్రాంచిని ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు నగదు అవసరం నిమిత్తం పట్టణానికి రాకుండా వీలుగా ఈ ఎఏర్పాట్లుచేయడం జరిగిందని ఈ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగంచేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, పుదువై బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలయోగి వర్ధంతి



యానాం : దివంగత లోక్‌సభ మాజీ స్పీకర్ దివంగత నేన జిఎంసి బాలయోగి వర్ధంతిని యానాంలో ఘనంగా నిర్వహించారు. యానాంలోని పరిపా లనాధికారి కార్యాలయం సమీపంలోను, 216 జాతీయ రహదారి వద్ద, ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉన్న విగ్రహాలకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పూలమాలలువేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, కమీషనర్ జి. గౌరిసరోజ, మున్సిపల్ మాజీ చైర్మన్ జి. చంద్రరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ సిరాజ్డీన్, ఎం. సుబ్బారావు. బి. బలరాం, పి. సూర్యప్రకాష్, పలువురు నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## పరవాడ బిసికాలనీ సిసి రోడ్డు శంకుస్థాపన

### ముఖ్యఅతిథిలుగా హాజరైన ఎంపిటిసిలు

పరవాడ : పరవాడ పంచాయితీ పరిదిలో గల బిసి కాలనీలో సిమెంట్ రోడ్డు, సిమెంట్ కాలువలు నిమిత్తం మండల పరిషత్ నిథుల నుండి రూ.5.50లక్షలు మంజూరు అయినవి. ఈ రోడ్డు పనుల శంకుస్థాపన చేయటకు ముఖ్యఅతిథిలుగా పరవాడ ఎంపీటీసీ సభ్యులు పైల శ్రీనువాసరావు, సిరపురపు అప్పలనాయుడు హజరై వారిచేతులు మీదగా శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఈ సి యస్ మాజీ చైర్మన్ చల్లాకనకారావు, బండారు రామారావు, దుంగలరవి బిసి కోలనీ గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాసాకు ఎంపికైన ఆదిత్యవిద్యార్థి




కాకినాడ : కెనడీ స్పేస్ సెంటర్‌కు నాసాకు ఆదిత్య 7వతరగతి విద్యార్థి కె.జయేష్ సాయి ఎంపికయ్యినట్లు ప్రిన్సిపాల్ జె.మొయినా తెలిపారు. శనివారం స్థానిక గంగరాజు నగర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎడ్యేచార్యా జాతీయస్థాయి 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించు కల్పనా చావ్లా నేషనల్ స్కాలర్ పరీక్ష 2017కు జాతీయ స్థాయితొలి 21 మందిలో నిలిచిచాడన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కెనడీ స్పేస్ సెంటర్,నాసా క్యాంపు సందర్శనకు మే మొదటి వారంలో పర్యటన ఉంటుందన్నారు.పూర్తి ఆన్ లైన్ విధానంలో జరుగు ఈ పరీక్ష3 అంచెలుగా జరిగిందని మొదటి దశ సుమారు లక్ష20వేల మంది పాల్గొనగా దీనిలో 2వేల మంది మలిదశకు దాని నుండి 84 మంది తుది దశకు ఉంపికయ్యారాన్నారు. ఫైనల్‌కు ఎన్నికైన 84 మందిలో తొలి 21 మందిని నాసాకు తదుపరి 21 మందిని లక్షరూపాయల నగదు ఆ తరువాత 21 మందికి 51 వేల నగదు చివరి 21 మందికి 21 వేల నగదు బముమతిగా అంద జేస్తున్నామని ఎడ్యూచార్య రీజనల్ మేనేజర్ విక్రమ్‌బోహర్ తెలిపారు. వీరిలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి 5గురు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ఆదిత్యవిద్యార్థి కావడం గమనార్హమన్నారు. ఇటువంటి అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకున్న సాయిని ఆదిత్యవిద్యాసంస్థల అధినేత ఎన్ .శేషారెడ్డి, సెక్రటరీ ఎన్.కృష్ణ దీపక్‌రెడ్డి అభినందించారు.

# 'జాయిన్ వాక్-ఏ-థాన్'



పినాకిల్ హాస్పటల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం విశాఖ బీచ్ రోడ్‌లోని కాళీమాత ఆలయం వద్ద నుండి 'జాయిన్ వాక్-ఏ-థాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి అభినయ ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సాహపరిచింది. నగరానికి చెందిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగింది.

# ఖాళీ బిందెలతో మహిళలు ధర్నా



సబ్బవరం : స్థానిక పంచాయతీ ఆఫీస్ వద్ద గోపాల్‌నగర్ వాసులు ఖళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న గోపాల్‌నగర్ ప్రాంతంలో కుళాయిలు లేవని త్రాగుటకు మంచినీరు దొరకడంలేదని ఈ ప్రాంత వాసులు కొన్ని సంవత్సరాలనుండి గగ్గోలు పెడుతున్నారు. టిడిపి ప్రభుత్వం వారు మంచినీరు కొసం నిధులు మంజూరు చేసి వాటర్ ట్యాంకులు కట్టినా చుక్క మంచినీరు దొరకలేదని ఈ ప్రాంత మహిళలు ఆరోపిస్తున్నారు.

ఈ సందర్భంగా మహిళలు కోసం ధర్నా నిర్వహించారు. రాబోయే వేసవి కాలంలో మరిన్ని ఇబ్బందులు తప్పవని అధికారులు వెంటనే స్పందించి ప్రజల అవస్థలు తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లతాతారావు, కోరాడ శ్రీరాములు, పల్లాతాతారావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డేజ్ హోమ్ సేవలు అభినందనీయం

## పిఎమ్‌జెఇ జిల్లా గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి



రావులపాలెం : వృద్ధాప్యంలో ఉన్న వార్కి ఆనందాన్ని ఆరోగ్యాన్ని చక్కని ఆదరణతో అందిస్తున్న సిఆర్‌సి ఓల్డేజ్ హోమ్ సేవలు అభినందనీయమని పిఎమ్‌జెఇ జిల్లా గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి అన్నారు. స్థానిక సిఆర్‌సి ఓల్డేజ్ హోమ్‌లో ఆర్‌ఓ వాటర్ ప్లాంటును ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లైన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి, లైన్ ఇవివి ఈశ్వర్ కుమార్, జోనల్ చైర్మన్ లైన్ బివివి సత్యనారాయణ, ఆలమూరు లైన్ ప్రెసిడెంట్ రాజు, సెక్రటరి భాస్కరరావు, సామర్లకోట లైన్ మెంబర్ చైర్మన్ ఆది నారాయణ, జెసి లైన్ కృష్ణ మోహన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఇంత చక్కగా ఓల్డేజ్ హోమ్‌ను నిర్వహిస్తున్నందుకు అధ్యక్షులు మల్లిడి కనికిరెడ్డి తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓల్డేజ్ హోమ్ సభ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదాపై పార్టీలకు అతీతంగా పోరాటం చేయాలి



ఆలమూరు : ప్రత్యేక హోదా సాధనకై రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పోరాటం చేయాలని అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆలమూరు సిపిఐ ఆధ్వర్యంలో ప్రముఖ యువ న్యాయవాది కె.భీమశంకరం అధ్యక్షతన శనివారం స్థానిక సమతా కార్యాలయంలో ప్రత్యేక హోదాపై అఖిల పక్షాల, ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ ఎ.పి.కి ప్రత్యేక హోదా ఇవ్వాలని, ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖకు రైల్వేజోన్, గిరిజన యూనివర్సిటీ, పోలవరం ప్రాజెక్టుకు రావలసిన నిధులు, కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు, విభజన హామీల అమలుకు అన్ని రాజకీయ ప్రజా సంఘాలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు కె.రామకృష్ణ, జి.ఆనంద్, వి.శ్యామ్, జిల్లెళ్ల శేషగిరిరావు, కె. వరలక్ష్మి, ఈశ్వరి, సహస్రరావు, ధనరాజు, వై.రమణయ్య చిన్న, కొపనాతి శ్రీనివాసు, లంకే వెంకటరెడ్డి, లంకే యాకోబు, తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తపేట ఎ.ఎమ్.సి. మాజీ ఛైర్మన్, మాజీ జెడ్.పి.టి.సి. న్యాయవాది కోరం జయకుమార్ మృతికి రెండు ని॥లు మౌనం పాటించారు.

# చిత్రభాను

## పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన శ్రీయ.....



హీరోయిన్ శ్రీయ వివాహం జరుగబోతోందంటూ రెండు రోజులుగా మీడియాలో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఆమె తన రష్యన్ బాయ్ ఫ్రెండును పెళ్లాడబోతోందని, త్వరలోనే ఈ ముద్దుగుమ్మ పెళ్లి వేడుక చూడబోతున్నామంటూ వార్తలు రావడంతో అంతా నిజమే అనుకున్నారు, ఇటీవల ఆమె భారీగా నగలు, చీరలు కొనడం కూడా ఈ వార్తలకు మరింత బలాన్నిఇచ్చాయి. ఈ వార్తలపై తాజాగా శ్రీయ క్లారిటీ ఇచ్చారు. అయితే మీడియాలో తన పెళ్లి గురించి వార్తలు రావడంపై శ్రీయ స్పందించారు. తనకు ఇప్పుడే పెళ్లి చేసుకునే ఆలోచన లేదని, దానికి ఇంకా చాలా సమయం ఉందని తెలిపారు. నగలు, చీరలు కొన్నది అందుకే తన స్నేహితురాలి వివాహం ఉండటంతో నగలు ఆర్డర్ ఇచ్చానని, చీరలు కొనుగోలు చేశానని, చాలా మంది ఇవి నా వివాహం కోసం అని పొరపాటు పడ్డారని శ్రియ వివరణ ఇచ్చారు. రాజస్థాన్లో వివాహం నిజమే కానీ, నా కూతురు వివాహం కాదు శ్రీయ తల్లి నీరజ స్పందిస్తూ... తన కూతురు పెళ్లి వార్తలను తోసిపుచ్చారు. అందులో నిజం లేదన్నారు. రాజస్థాన్లో శ్రీయ స్నేహితురాలి వివాహం జరుగబోతోందని, అందుకే నగలు, చీరలు ఆర్డర్ చేసినట్లు నీరజ తెలిపారు.

# బికినీ అందాలతో రకుల్...



తెలుగులో అతి తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని వరుస అవకాశాలు దక్కించుకుంటున్న హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్.... ఇండస్ట్రీలో ఆమె ఇంత స్ట్రాంగ్‌గా పాతుకుపోవడానికి కారణం కేవలం నటన మాత్రమే కాదు, ఏ మాత్రం మొహమాట పడకుండా సెక్సీగా అందాలు ఆరబోసే తెగింపు కూడా ఉండటం.

కాస్త గ్లామర్ డోస్ ఎక్కువ కావాలని దర్శకులు కోరితే వెంటనే ఓకే చెప్పే విశాల హృదయం కూడా ఆమె సొంతం. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ 'మాగ్జిమ్' మేగజైన్ లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై బికినీలో అందాలు ఆరబోసింది. గతంలో రకుల్ బికినీల్లో కనిపించినప్పటికీ ఇంత హాటుగా ఎప్పుడూ కనిపించలేదని అంటున్నారు అభిమానులు.

రకుల్ ప్రీత్ సింగ్ ఉన్నట్టుండి ఇలా మాగ్జిమ్ కవర్ పేజీపై సెక్సీగా అందాలు ఆరబోయడానికి కారణం బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ దృష్టి తనపై పడాలనే ఉద్దేశ్యమేనంట. తెలుగులో దాదాపు అందరు టాప్ హీరోలతో చేసిన ఆమె ఇపుడు బాలీవుడ్ అవకాశాల మీద కన్నేసింది. రెండు హిందీ చిత్రాల్లో రకుల్ ప్రస్తుతం రకుల్ హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.

ఆమె నటించిన 'అయ్యారి' అనే చిత్రం ఈ నెలలోనే విడుదలకు సిద్ధమవుతోంది. దీంతో పాటు అజయ్ దేవగన్ చిత్రంలోనూ అవకాశం దక్కించుకుంది. గతేడాది మహేష్ బాబుతో రకుల్ ప్రీత్ సింగ్ 'స్పైడర్' చిత్రంలో నటించింది. అయితే ఈ చిత్రం భారీ ఫ్లాపు కావడంతో రకుల్ మీద చాలా ఎఫెక్ట్ పడింది. ఆ సినిమా తర్వాత ఆమె తెలుగులో ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా సైన్ చేయలేదు.

## రోజురోజుకీ కొత్తదనంతో రంగస్థలం



ఈ వేసవికి రానున్న చిత్రాలలో ముందుగా అడుగుపెట్టే భారీ చిత్రం రంగస్థలం. టాలీవుడ్ లో ఈ మధ్య కాలంలో ఏ డైరెక్టర్ కూడా చేయనటువంటి ప్రయోగాన్ని సుకుమార్ చేయబోతున్నారు. 1985 కాలం నాటి పరిస్థితులని సుకుమార్ కళ్ళకు కట్టినట్లు చూపించబోతున్నారు. తాజాగా లీకైనా ఈ చిత్ర కథ వివరాలు అత్యంత ఉత్కంఠగా మారాయి. ఈ చిత్రంలో అసలు కథ రాజకీయం అని వార్తలు వస్తున్నాయి. సమంత ఈ చిత్రంలో పేదింటి పల్లెటూరి అమ్మాయిగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ లో సమంత లుక్స్ అదిరిపోయాయి. ఇక ఆమె నటన ఎలా ఉండబోతోంది అనే దాని కోసమే అభిమానులు ఎదురుచూస్తున్నారు. సౌండ్ ఇంజనీర్ చిట్టిబాబు రామ్ చరణ్ కు ఈ పాత్ర ఓ సవాలే. టీజర్ లో చూస్తే చరణ్ తన పాత్రలో ఒదిగిపోయాడనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇక చిట్టిబాబుగా చరణ్ చేయబోయే సందడి గురించే అంతా చర్చించుకుంటున్నారు. రాజకీయ నేపథ్యం టీజర్ లో చూపిన విధంగా రామ్ చరణ్ పాత్ర సరదాగా సాగుతుంది. కానీ అసలు విషయాన్ని సుకుమార్ దాచిపెట్టేశాడని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్ర కథ రాజకీయ నేపథ్యంతో కూడుకున్నదనే విషయం తెలియగానే అంతా షాక్ కి గురవుతున్నారు. పెద్ద ప్రయోగమే 1985 నాటి పరిస్థితులు, పైగా అప్పటి రాజకీయాలు.. ఈ తరహా కథని ఎంచుకోవడం కత్తి మీద సామే. రంగస్థలం చిత్రంతో సుకుమార్ పెద్ద ప్రయోగమే చేయబోతున్నాడని సినివర్గాలు చర్చించుకుంటున్నాయి. మండల స్థాయి ఎన్నికలు రంగస్థలం చిత్రంలో మండలస్థాయి ఎన్నికలకు సంబందించిన సన్నివేశాలు ఉన్నాయట. ఈ సన్నివేశాలని సుకుమార్ తనదైన శైలిలో చిత్రీకరించి రక్తి కట్టించబోతున్నట్లు తెలుస్తోంది. వినికిడి లోపం ఉన్న చిట్టిబాబుకు, ఈ ఎన్నికలు సుకుమార్ ఎలా లింకు పెట్టాడనే డౌటు ఉత్కంఠని రేకెత్తిస్తోంది.

## ఇలియానాను ప్రశ్నించిన హీరో



అందరి మధ్య వ్యక్తిగత విషయాల గురించి చర్చించడం తనకు ఇష్టంలేదని కథానాయిక ఇలియానా అన్నారు. 'బాద్‌షాహొ'తో గత ఏడాది సెప్టెంబరులో హిట్ అందుకున్న ఆమె నటించిన కొత్త చిత్రం 'రెయిడ్'. అజయ్ దేవగణ్ కథానాయకుడు. రాజ్‌కుమార్ గుప్తా దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొని మీడియాతో మాట్లాడింది. సినిమా విశేషాలను పంచుకుంది. ఇదిపక్కన పెడితే.. ఇలియానా ఆస్ట్రేలియాకు చెందిన ఫొటోగ్రాఫర్ ఆండ్రూ నీబోన్‌తో చాలా రోజులుగా ప్రేమలో ఉన్నారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోలను, వీడియోలను ఇలియానా తరచూ ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలలో పోస్ట్ చేస్తూ ఉంటారు. డిసెంబరులో క్రిస్మస్ చెట్టును అలంకరిస్తుండగా తీసిన ఓ ఫొటోను ఇలియానా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. 'ఏడాదిలో నాకు ఎంతో ఇష్టమైన సమయం. ఈ ఫొటోను నా భర్త తీశారు' అని దానికి క్యాప్షన్ ఇచ్చారు. దీంతో ఇలియానా రహస్యంగా పెళ్లి చేసుకున్నారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో 'రెయిడ్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో హీరో అజయ్ దేవగణ్ 'నీకు పెళ్లైందా?' అని ఇలియాను ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ.. 'ఏం చెప్పాలో తెలియడం లేదు. వృత్తిపరంగా నేను చక్కగా రాణిస్తున్నా. వ్యక్తిగతంగానూ చాలా సంతోషంగా ఉన్నా. ధన్యవాదాలు.. ఇంకా దీని గురించి మాట్లాడాల్సింది ఉందని నేను అనుకోవడం లేదు. నా వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా ప్రైవేట్‌గా ఉంచుకోవాలని అనుకుంటున్నా. కానీ నా జీవితం గురించి ప్రపంచం తెలుసుకోవాల్సిన అందమైన విషయాలు ఇంకా చాలా ఉన్నాయి' అని ఆమె అన్నారు.

## బిల్లా ఈజ్ బ్యాక్..



2007 లో విడుదలైన తమిళ చిత్రం బిల్లా ఓ సంచలనం. అజిత్ స్టైలిష్ పెరామేన్స్, నయనతార బికినీ అందాలు అభిమానులకు పిచ్చెక్కించాయి. స్టైలిష్ చిత్రాలకు బిల్లా చిత్రం ఓ ల్యాండ్ మార్క్ మూవీగా నిలిచింది. అజిత్, నయనతార జోడికి అభిమానులు బ్రహ్మరథం పట్టారు. చాలా కాలం తరువాత ఈ జోడి మళ్ళీ జత కట్టనునట్లు అధికారికంగా ప్రకటించబడింది. శివ దర్శకత్వం వహిస్తున్న అజిత్ చిత్రం విశ్వాసంలో నయనతార హీరోయిన్ గా ఎంపికైంది. నయన్ హీరోయిన్ గా ఎంపిక కావడం ఒక్కసారిగా హాట్ టాపిక్ గా మారిపోయింది. దర్శకుడు శివ విశ్వాసం చిత్రాన్ని ఎమోషనల్ యాక్షన్ ఫిలింగా తీర్చి దిద్దనున్నారు. అజిత్ కు నయన్ పరొక్ట్ జోడి అని అభావించడంతో ఆమెని హీరోయిన్ గా ఎంపిక చేసుకున్నారు. బిల్లా చిత్రంలో నయన్ బికినిలో మెరవడం సౌత్ లోనే ఓ సెన్సేషన్. నయన్ బికినీ అందాల గురించి సినీ అభిమానుల్లో అప్పట్లో తీవ్రమైన చర్చ జరిగింది. విశ్వాసం చిత్రంలో కూడా నయనతార గ్లామర్ షో ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగులో ప్రభాస్ అజిత్ పాత్రకు తెలుగులో ఎవరి సరిపోతారు అని భావిస్తున్న తరుణంలో ప్రభాస్ హీరోగా ఈ చిత్రాన్ని రీమేక్ చేసారు. ప్రభాస్ స్టైలింగ్ ఈ చిత్రంలో అభిమానులని మెస్మరైజ్ చేసింది.

### ప్రతీ రేషన్ డిపో ముందూ

# సరకుల డిస్‌ప్లే బోర్డు పెట్టాలి

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పుల్లారావు



విశాఖపట్నం: ప్రతీ ఒక్క చౌకధరల దుకాణాలలో తప్పని సరిగా నిత్యావసర సరుకుల పంపిణీ వివరాలకు సంబంధిఇచిన డిస్‌ప్లే బోర్డును పెట్టాల్సిందిగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం మధ్యాహ్నం సీతమ్మధార సర్కిల్-2 పరిధిలోగల 206 రేషన్ దుకాణాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ గల కందిపప్పు, బియ్యం, నూనె తదితరాలను పరిశీలించారు. ఈ పోస్ మిషన్ వాడుతున్న విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ 40 రూపాయలకే అందజేస్తున్న కందిపప్పును వినియోగదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి నాణ్యమైన సరుకులను సబ్సిడీ ధరలకే అందించడానికి కృషి చేస్తోందని అన్నారు. అందులో భాగంగా బయట కేజీ 70 నుండి 80 రూపాయలు ధర పలుకుతున్న కందిపప్పును చౌక ధరల దుకాణాల ద్వారా కేవలం 40 రూపాయలకే అందిస్తున్నామన్నారు. ఎప్పటి మాదిరిగానే బియ్యం, పంచదారలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డుగల రజకులు, కూరాకుల, మత్స్యకారుల కుటుంబాలకు కిరోసిన్‌ను త్వరలో పంపిణీ చేయనున్నామని అన్నారు. మినపప్పు, పెసరపప్పు, ఎండుమిర్చిలను సబ్సిడీ మీద చౌక ధరల దుకాణాలలో పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఆర్థిక భారం పడుతున్నప్పటికీ ప్రతీ నిరుపేదకూ అందించడమే లక్ష్యంగా భావిస్తున్నదన్నారు. చంద్రన్న విలేజ్ మాల్స్‌లో 20 శాతం తక్కువ ధరలకు అందించేందుకు నిర్ణయం తీసుకున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,500 చంద్రన్న విలేజ్ మాల్స్‌ను అర్బన్ మరియు సెమి అర్బన్‌లలో పెట్టడానికి రిలయన్స్, ఫీచర్ గ్రూపు ముందుకు వచ్చాయని, డీలర్లు చొరవ చూపాలని, వారికి అదనపు ఆదాయం కల్పించడానికి ఈ మాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్‌ల ద్వారా 5 రూపాయలకే భోజనాన్ని అందించనున్నామని, త్వరలో 200 అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామన్నారు. సినిమా హాల్స్, మాల్స్‌లలో ఎంఆర్‌పి ధరలుకన్న అధిక ధరలలో తినుబండారాలను అమ్మినట్టు తమ దృష్టికి వస్తే వెంటనే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లీగల్ మెట్రాలజీ, పౌర సరఫరాల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. అన్ని చౌక ధరల దుకాణాలలో ఈ పోస్ మిషన్ వాడకం తప్పని సరిఅన్నారు. రేషన్ కార్డుదారులకు ఈ పోస్ మిషన్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. నిత్యావసర సరుకులను నిర్దేశించిన సమయంలో తప్పని సరిగా పంపిణీ చేయాలన్నారు. మంత్రి పర్యటనలో జాయింట్ కలెక్టర్ జి. సృజన, డిఎస్‌ఓ నిర్మలాబాయి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పది పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

### శాసన మండలి సభ్యులు గాదె శ్రీనివాసుల నాయుడు



విజయనగరం: పదవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని శాసన మండలి సభ్యులు గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు. శనివారం కలక్టర్ కార్యాలయపు సమావేశ భవనంలో జరిగిన పదవతరగతి పరీక్షల పర్యవేక్షకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టెన్త పరీక్షలను ప్రతీ ఏటా జిల్లాలో ఆదర్శవంతంగా నిర్వహిస్తున్నారని దానిని కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఏప్రియల్ 4వ తేదీ నుంచి జవాబు పత్రా మూల్యాంకన జరుగుతుందని తెలిపారు. అనారోగ్య సమస్యలున్న టీచర్లను మూల్యాంకనకు పంపించవద్దన సూచించారు. మూల్యాంకనలో టీచర్లలకు తగిన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ తేవటవ జరిగిందని చెప్పారు. సంయుక్త కలక్టర్-2 కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కి అవకాశం లేకుండా పరీక్షలు నిర్వహించాలని కోరారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జెరాక్సస షాపులను మూసివేయించాలని ఊచించారు. ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు లేకపోయినా మంచి ఫలితాలు, సాధిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కల్గిన విద్యార్థులున్నరని మొత్తం ఫలితాలు సాధించేలా కృషిచేయాలని కోరారు. పరీక్షల నిర్వహణపై ఫిర్యాదులు రాకుండా గతిన ఏర్పాట్లు చెయాలని మాస్‌కాపీయింగ్ జరిగితే, సెక్షన్ 25 ప్రకారంసంబంధిత ఇన్విజిలేటరుపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్యసిబ్బందిని నియమించాలని విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. జిల్లా విద్యాశిఖాధికారి బి.నాగమణి మాట్లాడుతూ మార్చి 15వ తేదీ నుంచి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షల్లో బార్‌కోడింగ్ విధానాన్న స్కమంగా అమలు చేయాలని ఉదయం 10 గంటలు దాగిన తర్వాత పరీక్షాకేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించకూడదని చెప్పారు. ఇన్విజిలేటర్ సైతం మొబైల్‌ఫోన్లను పరీక్ష గదికి అనుమతించకూడదని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరప్రాంతాల్లో పరీక్షలు పూర్తి అయ్యేవరకు 144 సెక్షన్ అమలులో ఉంటుదన్నారు. పరీక్షల నిర్వహణలో సమస్యలు తలెత్తుతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రశ్నాపత్రాల తరలింపు, జవాబు పత్రాల ప్యాకింగ్‌లో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపులో పోలీసుల భద్రత పాటించాలని చెప్పారు. పరీక్షల ప్రారంభం నుండి చివరి రోజు వరకు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ జి.విజయలక్ష్మి, ఆర్.ఎం.ఎస్,ఏ డిప్యూటీ డి.ఇ.ఓ ఆర్.ఎల్ నారాయణ, ఎగ్జామ్స్ సూపరింటెండెంట్ జి.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి.. వర్షంలో ముగిసిన పోరాటం

### ఆజ్లాన్‌షా కప్‌లో అర్జెంటీనా చేతిలో 2-3 తేడాతో భారత్ ఓటమి



ఇఫో (మలేసియా): సుల్తాన్ ఆజ్లాన్‌షా హాకీ కప్ ఆరంభ పోరులో సర్దార్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు పోరాడి ఓడింది. ప్రపంచ నంబర్ 2 అర్జెంటీనా చేతిలో 2-3 తేడాతో ఓటమిపాలైంది. ప్రకృతి సహకరించని ఈ పోరులో చివరి వరకు టీమిండియా కఠోరంగా శ్రమించడం గమనార్హం. అర్జెంటీనాలో గొంజాలో పిలాట్ 3, భారత్‌లో అమిత్ రోహిదాస్ 2 గోల్స్ సాధించారు.

అనుభవజ్ఞులు లేని యువ జట్టును సర్దార్ సింగ్ బాగానే నడిపించాడు. హోరాహోరీగా ప్రారంభమైన మ్యాచ్‌లో తొలి క్వార్టర్ ముగుస్తుందనగా అర్జెంటీనాకు పెనాల్టీ కార్నర్ లభించింది. 13వ నిమిషంలో గొంజాలో గోల్ చేసి ఆ జట్టును 1-0తో ఆధిక్యంలో నిలిపాడు. 24వ నిమిషంలో లభించిన మరో పెనాల్టీ కార్నర్‌నూ గొంజాలో సద్వినియోగం చేశాడు. దీంతో అర్జెంటీనా 2-0తో దూసుకుపోయింది. ఈ క్రమంలో భారత్‌కు 26వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ లభించింది. కుర్రాడు అమిత్ రోహిదాస్ మాస్టర్‌ఫుల్ స్ట్రోక్‌తో స్కోరును 1-2కు తగ్గించాడు. 28వ నిమిషంలో అర్జెంటీనాకు లభించిన పెనాల్టీ కార్నర్‌ను భారత్ చక్కగా అడ్డుకుంది. అర్ధభాగం ముగిసే సరికి భారత్ 1-2తో నిలిచింది

రెండో అర్ధభాగం ప్రారంభం కాగానే 31వ నిమిషంలో భారత్‌కు రెండో పెనాల్టీ కార్నర్ లభించింది.

అమిత్ రోహిదాసే మళ్లీ గోల్ చేసి స్కోరు 2-2తో సమం చేశాడు. అయితే ఆ ఆనందం ఎక్కువ సేపు మిగల్లేదు. 33వ నిమిషంలోనే గొంజాలో మంచి స్ట్రోక్‌తో మూడో గోల్ చేసి అర్జెంటీనాను 3-2తో ఆధిక్యంలో నిలిపాడు. ఆ తర్వాత ప్రత్యర్థి జట్టుకు పీసీ లభించినా భారత్ అడ్డుకుంది. మరో 11 నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా భారీ వర్షం రావడంతో కాసేపు ఆట నిలిపివేశారు. వర్షం కాస్త తగ్గడంతో మళ్లీ ఆడారు.

అయినప్పటికీ భారత్‌కు చివరి పది నిమిషాల్లో ఎలాంటి అవకాశాలు దక్కలేదు.

# హెచ్-1బీ భాగస్వాములకు తాత్కాలిక ఊరట




వాషింగ్టన్: హెచ్-1బీ వీసాదారుల భాగస్వాములను ఉద్యోగాల నుంచి తొలగించే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ట్రంప్ యంత్రాగం వెల్లడించింది. దీంతో పెద్ద సంఖ్యలో అక్కడ పనిచేస్తున్న భారతీయ ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఊరట లభించినట్లయ్యింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ(డీహెచ్ఎస్) ప్రకటించింది. హెచ్4 వీసాల మీద వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్-1బీ వీసా దారుల భాగస్వాములను ఉద్యోగాల నుంచి తొలగించే నిర్ణయంపై జూన్ వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోబోం. వాళ్లని తొలగించాలని తీసుకునే నిర్ణయం దేశంపై ఆర్థికంగా ఎటువంటి ప్రభావం చూపుతుందనే దాన్ని పరిశీలించాల్సి ఉంది. అందువల్ల అప్పటి వరకు హెచ్-1బీ భాగస్వాముల ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు అని డీహెచ్ఎస్ వెల్లడించింది.

2015లో అప్పటి ఒబామా ప్రభుత్వం హెచ్-1బీ వీసాదారుల భాగస్వాములు, గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూసే వారి భార్య/భర్తలు యూఎస్‌లోని వివిధ కంపెనీల్లో హెచ్-4 డిపెండెంట్ వీసాల కింద పనిచేసేందుకు అవకాశం కల్పిస్తూ ఓ విధానాన్ని తీసుకొచ్చారు. అయితే.. దాన్ని ఫిబ్రవరి 28 నుంచి తొలగిస్తామని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. కానీ, ఇప్పుడు హెచ్-4వీసాదారుల తొలగింపుపై సరైన నిర్ణయం తీసుకోలేదని అందుకు కొద్దిగా సమయం పడుతుందని అక్కడి ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ విధానంలో గణనీయమైన మార్పులు చేయాల్సి ఉందని.. వాటిని ఆర్థికపరంగా కూడా పూర్తిగా విశ్లేషించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని డీహెచ్ఎస్ పేర్కొంది.

## రైనా నిర్భయం నచ్చింది: రవిశాస్త్రి

ముంబయి: దక్షిణాఫ్రికాలో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా వెటరన్ క్రికెటర్ సురేశ్ రైనా నిర్భయంగా ఆడటం నచ్చిందని కోచ్ రవిశాస్త్రి అన్నాడు. చాలా కాలం తర్వాత జట్టులోకి పునరాగమనం చేసినప్పుడు ఒత్తిడి ఉంటుందన్నాడు. అలాంటి సందర్భంలోనూ రైనా దూకుడుగా ఆడటం బాగుందని పేర్కొన్నాడు. సఫారీలతో జరిగిన చివరి టీ20లో రైనా 27 బంతుల్లోనే 43 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. రైనాకు చాలా అనుభవం ఉంది. అనుభవం ఎలా పనిచేస్తుందో అతడు చూపించాడు. అతడు నిర్భయంగా కనిపించడం నన్ను ఆకట్టుకుంది. అతడి పట్టుదల నచ్చింది. సాధారణంగా జట్టులోకి చాలా కాలం తర్వాత పునరాగమనం చేసినవారు తమ స్థానం పదిలం చేసుకోవాలనుకుంటారు. అలాంటప్పుడు తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది. కానీ రైనా దాన్నీ లెక్కచేయలేదు.




# మోదీని అగౌరవపర్చలేదు : కేసీఆర్

### - కేంద్రం నయా పైసా ఇవ్వలేదు - మూడో ఫ్రంటో.. మరో ఫ్రంటో ఏదో ఒకటి వస్తుంది

హైదరాబాద్: ఇటీవల ఆదిలాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తాను ప్రధానిని అగౌరవంగా సంబోధించానని వస్తున్న వార్తలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఖండించారు. తాను అలాంటి వ్యాఖ్యలు చేయలేదని.. అసలు తనకు అలాంటి అవసరం లేదన్నారు. తన ప్రసంగం వీడియో క్లిప్ తెప్పించుకుని సైతం మళ్లీ చూశానని.. అసలు అలాంటి సందర్భం కూడా అక్కడ లేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి మాత్రమే వాడు.. వీడు అంటూ మాట్లాడానని.. కేసీఆర్ ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే అలాగే ఉంటుందన్నారు. ప్రజలతో మాట్లాడినప్పుడు ఇలాగే మాట్లాడతానన్నారు. అయినప్పటికీ ప్రధానిని కించపరుచుకుంటామంటే అది వాళ్ల ఇష్టమని చెప్పారు. కొందరు నాయకులు కేసీఆర్ జైలుకెళ్లాలని అనుకుంటున్నారా అని అంటున్నారని చెప్పారు. అక్రమ సంపాదనకు పాల్పడే వాళ్లే భయపడతారని.. మాకున్న ఆస్తులు బహిరంగ రహస్యమేనని చెప్పుకొచ్చారు. తన జేబులోని పెన్‌తో సహా అన్నింటిపై ఐటీ దాఖలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంపై పెత్తనం కోసమే రిజర్వేషన్లపై కేంద్రం స్పందించడం లేదన్నారు. కేంద్రానికి చాలా సార్లు వినతి పత్రాలు ఇచ్చామని కానీ స్పందించట్లేదన్నారు. మహారాష్ట్రలో 52 శాతం, తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. కేంద్రం ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేస్తామన్నారు.





Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com